

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 08, జూలై 2025 16 పేజీలు


## ప్రజల కోసం జైలుకెళ్లడానికి నేను సిద్ధం..

**కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**



2వ పేజీలో...






## అక్షరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?



16వ పేజీలో...



















# ప్రపంచమే గర్వపడేలా క్రీడల్లో రాణించాలి

-కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ కి మంచి పేరు తేవాలి
-విద్యార్థుల్లో ప్రతిభ చాలా బాగుంది
-స్పోర్ట్స్ స్కూల్ను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేస్తాం
-విద్యార్థులు క్రీడలపైనే శ్వాస ధ్యాస ఉండాలి
-మంత్రి వాకటి శ్రీహరి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:







ప్రపంచమే గర్వపడేలా క్రీడల్లో రాణించాలనీ, కరీంనగర్లోని రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ కు రాష్ట్రంలోనే మంచి తీసుకురావాలని క్రీడలు, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకటి శ్రీహరి పేర్కొన్నారు. కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ కి మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్తో కలిసి మంత్రి వాకటి శ్రీహరి కరీంనగర్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభించారు. మొదట కరీంనగర్ లోని పాత ఆర్ట్స్ కాలేజీ వద్ద 36 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) అదనపు తరగతి గదుల నూతన భవనాన్నిమంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం డా,, బి ఆర్ అంబేద్కర్ స్టేడియాన్ని సందర్శించారు. ఇండోర్ స్టేడియం ,గ్రౌండ్ , వాకింగ్ ట్రాక్ లను పరిశీలించారు. అత్యుత్తమంగాతీర్చిదిద్దాలని, విద్యార్థులను ఒలింపిక్స్లో ప్రతిభ చూపేలా తగిన శిక్షణ ఇవ్వాలని మంత్రి శ్రీహరి ఆదేశించారు. అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి పై మంత్రి వాకిటి శ్రీహరికి వివరించి మంత్రి పొన్నం వినతి పత్రం సమర్పించారు. ఉజ్వల పార్క్ సమీపంలో చేప పిల్లల పెంపకాన్నిమంత్రులు పరిశీలించారు. అనంతరం లోయర్ మానేరు డ్యాం పరిసరాల్లో సప్తగిరి కాలనీ వాకింగ్ ట్రాక్ వద్ద వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రులు మొక్కలు నాటారు. తర్వాత కరీంనగర్ లోని రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన స్విమ్మింగ్ ను పరిశీలించారు. అనంతరం జిమాస్టిక్ కోర్టును సందర్శించారు.. జిమాస్టిక్ విద్యార్థుల ప్రతిభకు కితాబు ఇచ్చి వారిని అభినందించారు..అనంతరం రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో సింథటిక్ ట్రాక్ వద్ద10 లక్షల రూపాయలతో లైటింగ్ ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వాకటి శ్రీహరి మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడి పాఠశాల అద్భుతంగా ఉందని, విద్యార్థుల క్రీడల్లో చక్కని ప్రావీణ్యం కనబర్చడం మరిచిపోలేనన్నారు. ఈ స్కూల్ తెలంగాణలోనే రోల్ మోడల్గా నిలవాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులకు స్కూల్ మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని, విద్యార్థుల క్రీడలపైనే ధ్యాస పెట్టాలని, చక్కని ప్రతిభ చూపాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడలకు ప్రజా పాలన ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నదని, గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. కరీంనగర్ రీజనల్ స్పోర్ట్ స్కూల్ లో అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటు , సైక్లింగ్ వెలోడ్రోమ్ ,హ్యాండ్ బాల్ కోర్టులు, వాలీబాల్ కోర్టులు, ఖబడ్డీ, ఖోఖో కోర్టులు ఏర్పాటు చేయాలనీ, పెవిలియన్ భవనం పునరుద్ధరణ చేయాలని క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి గారికి విజ్ఞప్తి చేశారు. 2036 ఒలంపిక్స్ లో భారత దేశం నుండి ప్రాతినిధ్యం వహించేలా ఇప్పటి నుండే మీరు శ్రమించాలనీ, యాంగ్ ఇండియా స్పోర్ట్స్ స్కూల్ లు కూడా వస్తున్నాయని తెలిపారు. ఈ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ నుండి మంచి ప్రావీణ్యం గల క్రీడాకారులకు తయారు చేసుకోవాలి.స్పోర్ట్స్ స్కూల్ గౌరవం పెరగాలి..మీ తోడ్పాటు సహాయం అందించాలన్నారు. గట్టిగా శ్రమపడి స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ కి మంచి పేరు తీసుకురావాలి..కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ ను ఇంటర్మీడియట్ వరకు పెంచాలని మంత్రి వాకిటి శ్రీహరి గారికి వినతి పత్రం సమర్పించారు.

### మత్స్య శాఖను ఆదర్శంగా తీర్చిద్దుతా:

మత్స్య శాఖను ఆదర్శంగా తీర్చిద్దుతాననీ, మత్స్య శాఖను గత ప్రభుత్వంలో ఏటీఎంగా బీఆర్ఎస్ నేతలు వాడుకున్నారనీ క్రీడలు, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకటి శ్రీహరి పేర్కొన్నారు. ఉజ్వల పార్క్ సమీపంలో చేప పిల్లల పెంపకాన్నిమంత్రులు శ్రీహరి, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ సంక్షేమంపై జరిగిన సదస్సులో మంత్రి శ్రీహరి మాట్లాడారు. చేప పిల్లల పంపిణీ లో లెక్కపెట్టలేరని తక్కువ చేప పిల్లల వేసేవారనీ, గతంలో ఈ శాఖలో జరిగిన అవినీతి వల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. మొదటిసారి ముదిరాజ్ బిడ్డకు ముఖ్యమంత్రి గారు మత్స్య శాఖ మంత్రినీ చేశారనీ, గతంలో ఉన్న అవినీతి మచ్చ తొలగించడానికి ఇప్పటికే అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామన్నారు. తను క్లిష్టమైన శాఖలు ఇచ్చారని, పెద్ద చేపలు చెరువుల్లో విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 80110 ఎంఎం ఉన్న చేప పిల్లలు పంపిణీ చేస్తామనీ, చేపలు ప్రకృతి ఇచ్చిన సంపద అని చెప్పారు. త్వరలోనే కేబినెట్ లో చేప పిల్లలు పంపిణీ పై నిర్ణయం తీసుకుంటామనీ, రాష్ట్రంలో 87 కోట్ల చేప పిల్లలు వేసుకునే విధంగా చెరువులు,ప్రాజెక్టులు, కుంటలు ఉన్నాయన్నారు. కరీంనగర్ లో చేపల ఉత్పత్తి మంచిగా ఉందనీ, కరీంనగర్లో కోల్డ్ స్టోరేజీ, ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామనీ, మత్స్యకార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటామనీ హామీ ఇచ్చారు. .. ఇక్కడ చేప పిల్లల ఉత్పత్తి బాగుంది..దానినిమరింత విస్తరిస్తామనీ, మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు, లక్ష్మణ్కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచుతామన్నారు...జిత్నే ఆబాది ఉత్నె ఇస్సేదారి అని రాహుల్ గాంధీ అన్నారు.విద్యా ఉద్యోగాల్లో కాకుండా రాజకీయాల్లో కూడా బడుగులకు అవకాశం కల్పించాలని రాహుల్ గాంధీ అన్నారు. కుల గణన చేసే అవకాశం బీసీ బిల్లు పెట్టే అవకాశం పొన్నం కి దొరికిందికుల గణన ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు ఎంత అనేది శాస్త్రీయంగా తెలిసిందన్నారు.. పెరిగిన చేప రేటు వచ్చిన తర్వాత అమ్ముకునే విధంగా కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం.. అది కరీంనగర్ నుండి ప్రారంభిస్తామన్నారు. మత్స్య కార్మికులు మోపెడ్ ,బండ్లు చేపలు అమ్ముకునే విధంగా ఉండడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ సంవత్సరం 82 కోట్ల చేప పిల్లలు విడుదల చేస్తామన్నారు..తెలంగాణ చేప ఉత్పత్తిలో నెంబర్ 1 ఉండేలా కార్యక్రమం తీసుకుంటామనీ మంత్రి శ్రీహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, శాట్ చైర్మన్ శివసేన రెడ్డి, శాట్ ఎండీ బాల సోనీ దేవి, కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, సీపీ గౌస్ ఆలం, శాతవాహన వీసీ ఉమేశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, మత్స్య శాఖ అధికారి భారతి, డీఎఫ్ఓ బాలమణి, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## డైరెక్టర్ (పా) గౌతం పొట్రు కలిసిన సింగరేణి ఆర్జి 2 జిఎం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని డైరెక్టర్ బంగ్లాలో సింగరేణి డైరెక్టర్ పా గౌతం పొట్రు ఆర్జి 2 జి ఎం బి వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఏరియా అధికారులతో సమావేశమై ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి ఉత్పాదకత, ఉద్యోగుల వివరాలు, సంక్షేమం తదితర విషయాలపైన కూలంకషంగా చర్చించారు. ఈ సమావేశంలో డీజీఎం పర్సనల్ అండ్ అధికార ప్రతినిధి పి అరవింద్ రావు, డీజీఎం ఐ ఈ మురళీకృష్ణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే సునీత మరియు ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ ఉన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరు బాధ్యతగా గుర్తించా లని సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండలంలోని రంగదాముని పల్లె లో స్వయంభుగా వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి, రంగనాథ స్వామి ఆలయాలలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు,ముందుగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మన మహోత్సవం కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా కాలభైరవ స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా గుర్తించాలని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. పచ్చదనం ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని ఫలితంగా అందరూ ఆరోగ్యంగా ఉంటారని భూమండలపై పెరుగుతున్న కాలుష్యం తగ్గించేందుకు ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు వర్షాలు పడేందుకు చెట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.రంగధాములపల్లి నుండి శాల పల్లెకు వెళ్లే రోడ్డు శిథిలమవటంతో మట్టి రోడ్డును వేయించారు. కొబ్బరికాయ కొట్టిన ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వరదలతో రంగదామునిపల్లి శాలపల్లి కి రాకపోకలు నిలిచిపోయాయని రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ప్రతిపక్ష నాయకుడిగా వారి సమస్యలను గుర్తించి గత ప్రభుత్వాన్ని ప్రశ్నించానని వారు ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వంలో బిటి రోడ్డు నిర్మాణం తో పాటు బ్రిడ్జి నిర్మాణానికి అధికారులతో మాట్లాడి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సామరాంరెడ్డి, సురేష్ రెడ్డి, ఆర్ ఐ జీవన్,పంచాయతీ కార్యదర్శి విక్రమ్ ,మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్,రెవెల్ల సత్యనారాయణ,నాయకులు జెల్ల అనిల్,అల్లూరి సత్యనారాయణరెడ్డి,కాశ గంగాధర్,దాసరి తిరుపతి గౌడ్,పెద్దూరి శంకరయ్య,గుర్రం మల్లారెడ్డి,కనపర్తి భాస్కర్,గాదె ఆంజనేయులు, లచ్చయ్య,కొంర్ద గంగరెడ్డి,సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న,కట్ట లక్ష్మణరావు, కాసారపు ప్రవీణ్ గౌడ్, చిర్ర దిలీప్ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరమర్శించారు. శంకర్రావుపేట మాజీ ఎంపీటీసీ గోలి లక్షి ్మ అనారోగ్యంతో బ ా ద . ఎ డ ం తుండగా, మల్లన్నపేట కు చెందిన మద్దెల భూమయ్య కాలు విరగగా, బండి విజయ్ తాటి చెట్టుపైనుండి పడగా, గొల్లపల్లి లో దావుల రాకేష్ దంపతులు ప్రమాదం లో గాయపడగా వారిని పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. తిరుమలాపూర్ చెందిన ఉలిసే రుక్మిణి బాయ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలందర్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, బలభక్తుల కిషన్, అలిశెట్టి రవీందర్, కందుకూరి సత్తయ్య, ఎరవేని రమేష్, మాజి అధ్యక్షులు బొల్లం రమేష్, నాయకులు అవారి చందు, ఎడమల మల్లారెడ్డి, సల్లూరి శోభన్ గౌడ్, కలకోట సత్యం, ఖాన్ పెల్లి హనుమన్లు, బోయపాతు గంగాధర్, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, మాజి ఎంపిటిసి గోస్కుల రాజన్న, బోయపోతు వనిత తదితరులు పాల్గొన్నారు

# 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- **సమ్మెతో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి**
- **సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను రామగుండం పారిశ్రామిక ప్రాంత సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని, ఈ సమ్మెకు సిపిఐ మద్దతు తెలుపుతుందని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం వంద సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడాన్ని సిపిఐ వ్యతిరేకిస్తుదని ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను భవిష్యత్తులో అమలు చేస్తే వేతన కమిటీలు ఉండవని, పని గంటలు 8 గంటల నుండి 12 గంటలకు పెంచుతారని, అలవెన్సులు, బోనస్‌లు రద్దు అవుతాయని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి, తక్కువ జీతానికి కాంట్రాక్టు కార్మికులను పెట్టుకుని వెట్టి చాకిరీ, శ్రమ దోపిడి జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు పరిశ్రమను, బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను, రైల్వే, విమానయానం, ఉక్కు పరిశ్రమ, రక్షణ రంగం తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశ పెట్టిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయకుండా గట్టిగా నిరసన వ్యక్తం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్‌లు, అసోసియేషన్‌లు జూలై 9 న దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒక రోజు టోకెన్ సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చాయని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, వివిధ బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలు, వర్తక, వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు తమ విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తొడుపునూరి రమేష్ కుమార్, సిరిసిల్ల మల్లేష్, పడాల కనకరాజు, ప్రీతం, చిలుముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌కు తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఈ వినతిలో పేర్కొన్నారు. సింగరేణి సంస్థల్లోని అన్ని విభాగాలలో సుమారు 35 వేల మంది కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, కాంటాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు, వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారని అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై దృష్టి సారించి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు అమలయ్యే విధంగా సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని, అమలయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటమం సందీప్, కార్యదర్శి రాసగట్ల భాస్కర్, ప్రవీణ్, రత్న, శ్రీనివాస్, వెంకటేష్, రవి, రాజ్, రవి కుమార్, సంపత్ తదితరులున్నారు.

## బాస్కెట్ బాల్ జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త:

ఈనెల 11 నుండి 13 వరకు ఉత్తనూర్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొననున్న జగిత్యాల జిల్లా బాస్కెట్ బాల్ బాలబాలికల జట్లను డా. వేణు గోపాల్ రెడ్డి తెలిపారు ఈ క్రింది పేర్లు గల క్రీడాకారులు బాలుర జట్టు శ్రీ చరణ్,అభినవ్, అఖిల్, బి. శ్రీ చరణ్,రామ్ చరణ్ తేజ,సాకేత్, సాయి సిగ్నేష్,అభిలాష్, మహిత్, రిష్విక్ తేజ,హేమంత్, అక్షిత్,బాలికల జట్టు సంజన,వర్షిత, శరణ్య, సుధాన్వి,రోహిత,సహస్ర,హారిక, కె.సహస్ర,శైలజ,సమీక్ష, శివాని,పూజ లు సంబంధిత పత్రములు తీసుకొనివెళ్లాలని తెలియచేశారు.

## పెద్దపులుల వేషధారులతో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ సంగంపల్లె గ్రామంలో సోమ వారం రోజున తాటిపర్తి జీవన్ రెడ్డి పర్యటనలలో ఉండగా పెద్ద పులి వేషధారులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముందు నృత్యాలతో సందడి చేశారు అనంతరం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సంగంపల్లె గ్రామస్తులకు పులి వేషదారులకు మొహారం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కర్ర సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో సోమవారంకిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గూడెపు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీలో గ్రామ స్థాయి కార్యకర్త గా పని చేసి నేడు జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి పని చేయడం గర్వంగా ఉందన్నారు.బీజేపీ లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఫలితం దక్కుతుందన్నారు. ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల ముల్కోజ్ వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి సల్పాల బాలకృష్ణ రామగిరి మహేందర్ మండల ఉపాధ్యక్షులు జంగా కిరణ్ రెడ్డి గుడ్ల నరేష్ శనవేనా కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఏబిసిడి వర్గీకరణ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఏ బి సి డి వర్గీకరణ అయిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేశారు.ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కోసం 31 సంవత్సరాలలో సహాయ సహకారాలు అందించిన ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ప్రెస్ మిత్రులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా అంబాల రాజేందర్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకివచ్చిందని, దాని ద్వారా మాదిగలకు 9!! రిజర్వేషన్లు దక్కాయి.ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్నిరంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు వృద్ధులు,వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుకుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్‌కోర్టులు మొదలగునవి ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకుఅండగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ వైస్ ఎంపీపీ జూగంటి శిరీష ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి 3 రోజుల జైలు శిక్ష

**-రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి 3 రోజుల జైలు శిక్ష పడిరదని రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు తెలిపారు. గత కొన్ని రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 10 మందిని సోమవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరచగా, మొత్తం 16వేల రూపాయల జరిమానా విధించారని, వీరిలో ఇద్దరు వ్యక్తులు రెండవసారి పట్టుబడినందుకు మూడు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. కాగా ఆ ఇద్దరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు తెలిపారు.

## బొలెరో వాహనం ఢీ..... వ్యక్తి మృతి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన కొలిపాక రాజయ్య (60) అను ఇతడు సోమవారం తెల్లవారుజామున ఆ గ్రామ ప్రధాన రహదారిపై వాకింగ్ చేస్తుండగా బొలెరో వాహనం మామిడాలపల్లి నుండి వైపు వస్తుండగా గ్రామ శివారులో ఢీకొట్టగా రాజయ్య అక్కడికక్కడే మృతి చెందగా బొలెరో తప్పించుకొని వెళ్లగా సమాచారం అందుకొన్న సిఐ లక్ష్మీ నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన తీరును పరిశీలించారు. ఢీ కొట్టిన వాహనం మామిడాల పల్లికి చెందిన ఎడ్ల రాజిరెడ్డి దని తెలుసుకొని, వాహనంతో పాటు డ్రైవర్ రాజిరెడ్డి ని పోలీస్ స్టేషన్ కు తరలించి, మృతుని కుటుంబ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వాహనంతో పాటు రాజిరెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వృద్ధురాలి బంగారం దొంగిలించిన దుండగులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని కునారం గ్రామానికి చెందిన దేవర్ల రాజవ్వ(75) అనే ఒంటరి వృద్ధురాలు తన ఇంటి ముందు కూర్చోగా ఇద్దరు యువకులు బైక్ పై ఇంటికి వచ్చి తాము ఇక్కడ కూర్చోని కల్లు తాగి వెళ్తామని చెప్పి వృద్ధురాలు నమ్మించి వృద్ధురాలతో మాట్లాడుతూ వృద్ధురాలు మెడ లోని రెండు తులాల బంగారు పుస్తెల తాడును తెంపుకొని పారిపోయినట్లు వృద్ధురాలు రాజవ్వ తెలిపారు. వృద్ధురాలు కేకలు వేయడంతో చుట్టూ పక్కల వారు వచ్చి పోలీసులకు సమాచారం అందించడంతో సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్సై వెంకటేష్ క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో పరిసరాలను పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గవర్నర్ చేత బంగారు పతకం పొందిన కవిత

ఓదెల ప్రభాతవార్త:



కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో ఓదెల మండలం హరి పురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు గుండేటి ఐలయ్య కుటుంబానికి చెందిన గుండేటి వెంకటేష్ సతీమణి అయిన ఆర్ కవిత కాకతీయ యూనివర్సిటీ ప్రధాన ప్రాంగణంలో పీజీ మనోవిజ్ఞాన శాస్త్రం సైకాలజీ చదివి యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ పొంది,నేడు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకం, ప్రశంస పత్రాన్ని అందజేసినారు జిల్లాలో సైకాలజీ విభాగంలో బంగారు పతకం పొందిన మొదటి మహిళ కావడం, గ్రామీణ ప్రాంతంకి చెందిన కవిత తల్లిదండ్రుల,అన్నయ్య ప్రోత్సాహకం తన విద్యాభ్యాసంలో అనిర్వచనీ యమైనదని, నేటికీ తన రంగంలో తాను రాణించడానికి భర్త గుండేటి వెంకటేష్, అన్నయ్య కర్నాకర్ ప్రోత్సాహం అత్యంత కీలకమని కవిత తెలిపారు బంగారు పతకం సాధించడంతో గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీసు

కోరుట్ల, ప్రభాతవార్త :

మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోరుట్ల మండల ఎంఈఓ అధికారి నరేశం వినతి పత్రం అందజేశారు. సోమవారం రోజున మిడ్ డే మీల్స్ వర్కర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి వాటిని అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం త్రీవ ప్రయత్నాలు చేస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉద్యోగ కార్మిక ప్రజా సంఘాలు ఈనెల తొమ్మిదిన జరిగే జాతీయ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా వ్యాప్తంగా వంట బందు చేసి సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని కార్మికులను స్కీం వర్కర్లుగా గుర్తించి అడెంటి కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారం పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ఈఎస్ఐ పిఎఫ్ పెన్షన్ పథకం అమలు చేయాలని ప్రభుత్వము



విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పనికి బదులు 12 గంటలు పని చేయాలని తెచ్చిన జీవో 242 కాపీని దగ్ధం చేశారు ఈనెల 21 నుండి జరుగుతున్న పార్లమెంటు సమావేశం సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున ఢిల్లీకి చేరుకొని ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నేతలు చొప్పరి గంగాధర్, సంగం పద్మ, కొంక భాగ్యలక్ష్మి ్మ, అనిషా, రాజు, గంగు, లత, హారిక తదితరులు పాల్గొన్నారు

## క్షణ మాత్ర అనుభూతే బ్రహ్మానందం

కోరుట్ల, ప్రభాతవార్త :

భగవంతుని దర్శనం చేసుకున్నప్పుడు ఆ క్షణంలో కలిగే అనుభూతే బ్రహ్మానందం అని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శ్రీ శ్రీ నారద మహా పురాణ సప్తాహంలో 4వ రోజు సోమవారం వైభవంగా జరిగింది. సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ వేముల ప్రభాకర్ డాక్టర్ అరుణ దంపతులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ శక్కరి వెంకటేశ్వర్ దంపతులు గురువందనం చేశారు. ప్రవచనంలో భాగంగా భగవత్ దర్శనానికి వెళ్ళినప్పుడు అప్పటి వరకు మనసులో ఉన్న ఆలోచనలన్నీ దూరమై దైవ దర్శనం కాగానే ప్రత్యేక అనుభూతి పొందుతామన్నారు. అలా క్షణ మాత్రం కలిగిన అనుభూతి శాశ్వతంగా కావాలని కోరడంతోనే బ్రహ్మ మానస పుత్రునిగా, నారద మహర్షి అవతరించాడని వివరించారు. నాస్తికులకు, వ్యసనపరులకు మనం దూరంగా ఉండాలని, వారు తమ ఆలోచనలు, వాదనలతో మనల్ని కూడ చెడగొట్టే అవకాశం ఉంటుందన్నారు. మన



దైనందిన జీవితంలో పరపతి, రికమండేషన్, డబ్బు ఉపయోగించి అన్ని పనులు చేసుకోవచ్చు కానీ, ఆ పరమాత్ముని మాత్రం మనం చేసిన పుణ్య ఫలంతోనే సాధించుకోగలమని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు భోగ శ్రీధర్, చౌడారపు శ్రీనివాస్, వొటారి చిన్న రాజన్న, ఎనుగందుల శ్రీనివాస్, రుద్ర సుధాకర్, పడిగెల పవన్, వనపర్తి చంద్రం, కంటాల రవీందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం.. మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు..

**దళితజాతికి మందకృష్ణ ఆశకిరణం.**

**మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

గత 31 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో దళితుల ఆకలి కేకలను అణగారిపోయిన వారి బ్రతుకులను ఎమ్మార్పిఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి)ని స్థాపించి దశదిశలా దళితుల గొంతుకను చాటిచెప్పిన దళితుల ఆశకిరణం మందకృష్ణ మాదిగ అని కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న, తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి రామంచ భరత్ ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. అశేశంగా తరలి వచ్చిన ఎమ్మార్పిఎస్‌నాయకులు ఎమ్మార్పిఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మార్కెట్ చైర్‌పర్సన్ స్వప్న చేతుల మీదుగా కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ కోరపల్లి గ్రామపంచాయితీ వెంకటేశ్వర్లపల్లిలో ఈ ఆవిర్భావ దినోత్సవం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని చేతపట్టి సబ్బండ వర్గాల ప్రజలను రాజకీయ పార్టీల నాయకులను అందరిని కలుపుకుని, నిర్విరామంగా ఎమ్మార్పిఎస్ బిల్లు పార్లమెంట్‌లో పాస్ అయ్యేంత వరకు వేల గొంతులు, లక్ష డప్పులు, మహాకళ ప్రదర్శనలు నిర్వహించి, దళితజాతిని ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన మందకృష్ణమాదిగకే దక్కు తుందన్నారు. మందకృష్ణ మాదిగ ఒక పటిమ గల పోరాట యోదుడని, దళిత జాతిలో ఏ ఒక్క వర్గానికి అన్యాయం జరగకుండా దళిత ఉపకులాలకు సైతం సమన్యాయం జరిగేవిధంగా ఆయన చేసిన కృషిని భారత ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు గ్రహీతగా జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం దళితజాతి గర్వించదగ్గ సమయం అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్ నాయకుడు కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య మాట్లాడుతూ దళితజాతికి జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లపై మందకృష్ణ మాదిగ 31సంవత్సరాల క్రితం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి, ప్రకాషం జిల్లా ఈదుముడి నుండి ప్రారంభమైన ఉద్యమం ఈరోజు భారతదేశం వ్యాప్తంగా విస్తరించిందని, మందకృష్ణ మాదిగ జాతికే కాకుండా అట్టడుగు అణగారిన ప్రజలకు ఆగ్రవర్ణాల పేదలకు ఏ సమస్య వచ్చిన తాను ముందుండి పోరాట హక్కులను సాధిస్తారని సమ్మయ్య అన్నారు.ఎస్సి వర్గీకరణ విషయంలో ఎన్ని అవంతరాలు, ఎన్ని అవమానాలు ఎదుర్కొన్న పోరాటాలు చేసి, సుప్రీంకోర్టు నుండి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి భారత ప్రధాని నరేంద్ర మోడి, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలను ఒప్పించి, మెప్పించి షెడ్యూల్ కులాల ఎస్సి వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందని సమ్మయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఓదెలు, పోల్సాని శ్రీనివాసరావు, బందారి రాజ్‌కుమార్, బుడగ సంగం జిల్లా నాయకులు రేవెల్లి వెంకటేశం, నేతకాని సంఘం నాయకులు భిక్షపతి, హమలీ సంఘం నాయకులు బందారి శ్రీధర్, బిజెపి నాయకులు రెంటాల మహేందర్, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తగట్టు సంపత్, మైనార్టీ నాయకులు ఎండి రహీం, యాదవ సంఘం నాయకులు సతీష్‌కుమార్ యాదవ్, బోయిని అంకూస్, సంజీవ్‌కుమార్, అర్జున్, రాజులతో పాటు అధిక సంఖ్యలో ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో హిమ్మత్ నగర్ గ్రామస్థుల ఫిర్యాదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామస్థులు తమ రెవెన్యూ గ్రామమైన కొండపాక ఇసుక రీచ్ ద్వారా ఇసుక లారీ లు మా గ్రామం నుండి రవాణా జరుగుతున్నందున ఆ గ్రామస్తులు ఇసుక లారీలలో పనిలో మాకు సగం రోజులు ఉపాధి కల్పించాలని సోమవారం అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసిలు గెల్లు మల్లయ్య, నల్ల మమత తిరుపతి రెడ్డి, మాజీ విండో చైర్మన్ సమ్మయ్య, బిజెపి నేత తిరుపతి రెడ్డి లతో పాటు తదితరులు కరీంనగా జిల్లా కేంద్రంలోని ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు.



## కోరుట్ల వార్త



## ప్రభుత్వ పాఠశాల పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం కోరుట్ల లోని 21వ వార్డ్ బిలాల్ పూర కు చెందిన దాదాపుగా 100 మంది మైనార్టీ సోదరులు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## కత్తి వెంకటస్వామి ని కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హైదరాబాదు లోని గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్థానిక ఎన్నికల పరిశీలకుడు కత్తి వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు వెంకటస్వామి తో కాంగ్రెస్ పార్టీ సంస్థ గత వ్యవహారాలపై చర్చించారు

## జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే మేడిపల్లి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఒక జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించి ఆ కుటుంబానికి నేనున్నాను అని భరోసాను కల్పించారు ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జి ప్రసాద్ గుండెపోటుతో మృతిచెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం 20వేల నగదును కుటుంబ సభ్యులకు అందించారు ప్రభుత్వపరంగా ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు తక్షణమే రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్ తో చరవాణిలో సంభాషించి ఆ జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ సందర్భంగా మృతి పట్ల సంతాపం తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు ఎమ్మెల్యే మెడిపల్లి సత్యమును అభినందించారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి.

### జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో



ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 39 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఐఐఐటి బాసరలో సీటు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బోధనపు అంకిత గుర్రం కీర్తన ఓదెల కావేరీ ఐఐఐటి బాసరలో సీటు సాధించిన విద్యార్థులు సోమవారం రోజున డాక్టర్ సంజయ్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలువగా విద్యార్థినులను ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వచ్చే విద్యాసంవత్సరం మరింత మంది అర్హత సాధించాలని ఆకాంక్షి స్తున్నానన్నారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించటానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థులకు బోధనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయులను నియమించామని ఉపాధ్యయ బదిలీలు ప్రమోషన్ చేపట్టడం జరిగింది అన్నారు దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాము అని నిధుల మంజూరు తో మోలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిస్తూ మంచి స్థానం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్న అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామ్ మనోహర్ రావు ఉపాధ్యాయులు వేముల రాంరెడ్డి పిడి శ్రీమతి జమున తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఆషాడ మాస వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



ఆషాడ మాసం పురస్కరించుకొని పట్టణంలోని పద్మశాలి కిట్టి పార్టీ సభ్యులు స్థానిక ఉమా శంకర్ గార్డెన్స్ లో మెహందీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆటపాటలతో అలరించారు. అనంతరం అల్పాహారంతో కార్యక్రమం ముగిసిందని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలి పారు.

# తాటిపల్లి అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం సిడిపిఓ మమత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆరు నెలలు నిండిన పిల్లలకి ఇంట్లోనే ఉండే ఆహార పదార్థాలు బియ్యం పప్పులు కూరగాయలు ఆకుకూరలు వీటితో తయారుచేసిన పోషకాహారం వయసు అనుసరించి నూనె గాని నెయ్యి గాని రోజువారి తినిపించే ఆహారంలో వేస్తూ అందించి విధానాన్ని గురించి నెలలు పెరుగుతున్న కొద్దీ వయసును అనుసరించి కప్పు కొలతతో ఆహార అందించే విధానాన్ని పెరుగుదలకు రోగనిరోధక శక్తి నిచ్చే ఆహార పదార్థాల గురించి తల్లులకి పూర్తీ అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత సూపర్వైజర్ లావణ్య శ్రీలక్షి ్మ, సువర్ణ అంగన్వాడీ టీచర్ శిరీష తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ ఎడ్యుకేషన్ ఫెయిర్ విజయవంతం

### భారీగా హాజరైన విద్యార్థులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించిన తెలంగాణ ఎడ్యుకేషన్ ఫెయిర్ సమావేశం విజయవంతమైంది. ఉన్నత విద్య చదువుల కోసం ఏర్పడిన సందేహాలను నివృత్తి చేసుకోవడానికి జగిత్యాల జిల్లాలోని పలువురు విద్యార్థులు భారీగా హాజరయ్యారు. హెల్పింగ్ హాండ్స్ అధినేత ఓయూ ప్రొఫెసర్ డా.రవీందర్ ఆధ్వర్యములో ఉన్నత విద్య, జాతీయ, రాష్ట్ర స్థాయి అవకాశాలు సదస్సు ఏర్పాటు చేశారు. ఇంటర్, డిగ్రీ, ఐఐటి, నిట్, ట్రిబుల్ ఐటీ, సెంట్రల్ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ, జేఎన్టీయూ ప్రవేశ పరీక్షలు, ఎంసెట్ ఇంజనీరింగ్ ప్రవేశాలు తదితర అంశాల పై ఎడ్యుకేషనల్ అవేర్నెస్ సెమినార్ కు ముఖ్య అతిధి గా జే న్ టీ యూ కొండగట్టు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. డా .బి .ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మునిసిపల్ చైర్మన్ ఆడవాళ జ్యోతి లక్ష్మణ్ ప్రముఖ సామజిక వేత్త గంగ నర్సయ్య, జగిత్యాల జిల్లా ఆర్టీఏ మెంబెర్, వర్తక సంఘ అధ్యక్షులు కంఠాల శ్రీనివాస్, కొక్కుల ప్రభాకర్, మామిడాల మునిందర్, విద్యార్థులు, పేరెంట్స్ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతము చేశారు. భవిష్యత్ బాటకు మంచి మార్గము ఎన్నుకొవాలనుకునే తపన ఉన్న విద్యార్థులకు జాతీయ, రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ పరీక్షలు, ఇంజనీరింగ్ టాప్ కాలేజీ అడ్మిషన్ గురించి, వారి సందేహాలను, సరియైన విధానమును చెప్పి ముందుకు వెళ్ళుటకు సహకరిం చలనే ఉద్దేశ్యముతో ఉచితంగా ఉస్మానియా యూనివర్సిటి ప్రొపెసర్ ఏ. రవీందర్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమం విజయవంతం కావడానికి టెక్నికల్ స్పాన్సర్ గా జ్యోతిస్మతి కళాశాలలు, వాగేశ్వరీ, పెద్దపల్లి మదర్ థెరిస్సా కళాశాల లు మానేజ్మెంట్ గా వ్యవహరించాయి. ఉస్మానియా, జే న్ టీ యూ యూనివర్సిటీ పరిధి లో గల ప్రముఖ ఇంజనీరింగ్, ఫార్మసీ, లా, హోటల్ మానేజ్మెంట్, ఫాషన్ డిజైన్, డిగ్రీ, పీజీ తదితర కోర్సుల ప్రవేశాల ఉచిత అడ్మిషన్ గైడెన్స్ సహాయం కొరకు 9700344777 మొబైల్ కు సంప్రదించవచ్చునని తెలిపారు.




# జగిత్యాల వార్త

## నూకపల్లిలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**



నూకపల్లిలోని డబుల్ బెడ్రూమ్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ. బారీ ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ. బారీ మాట్లాడుతూ నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీని ఇటీవలే ప్రభుత్వం జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేసిందని, అక్కడ విద్యార్థులకు పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు చదువు నిమిత్తం జగిత్యాల పట్టణానికి వచ్చి వెళ్తున్నారని, ఒక పెళ్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలోనే ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. ప్రతిరోజు విద్యార్థులు నూకపల్లి నుండి జగిత్యాల పట్టణానికి రావడానికి ఇబ్బందులు పడుతు న్నారని విద్యార్థుల ఇబ్బందులు తొలగించడానికి నూకపల్లి నుండి జగిత్యాలకు ఓ బస్సు ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నసీమ్ అహ్మద్, నయీమ్ నూక్కపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





జగిత్యాల లయన్స్ క్లబ్నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ లైన్స్ క్లబ్ 2025 జూన్ నుండి 2026 జూన్ వరకు ఈ కమిటీ కొనసాగుతుంది లయన్స్ క్లబ్ అధ్యక్షుని అడ్ల గట్టు శంకర్ సెక్రెటరీ గంగాధర్ కోశాధికారిగా సామాన్ల శ్రీహరి ఎన్నుకోబడ్డారు ఇట్టి కార్యక్రమానికి వైస్ గవర్నర్ మోర భద్రేశ్వరం రీజన్ చైర్మన్ డాక్టర్ కామినేని శ్రీనివాస్ జోన్ చైర్మన్ శ్రీనివాస్ మరియు డిస్టిక్ క్యాబినెట్ కోశాధికారి గాలివెల్లి వెంకట్ పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమానికి మాజీ చైర్పర్సన్ అడబాల జ్యోతి పాల్గొన్నారు ఈ సమావేశం మార్కండేయ మందిరంలో జరిగింది ఇందులో చార్టెడ్ ప్రెసిడెంట్ శ్రీరామ సుదర్శన్ ఫాస్ట్ ప్రెసిడెంట్ కుమార్ గోపి విలాస్ మహేందర్ శ్రీనివాస్ మరియు మహిళ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు వీరు ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేయుటకై ప్రమాణం చేసినారు

## నిరుపేద విద్యార్థిని విద్య కోసం ఎమ్మెల్యే సంజయ్ ఆర్థిక సహాయం

మల్లాపూర్ ,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామనికి కుంచెపు పోశెట్టి కూతురు కుంచెపు గాయత్రి హైదరాబాద్ లోని కోటి వుమెన్స్ కలశాల లో సీటు సాధించగా అమ్మాయి పేద కుటుంబనికి చెందడంతో అమ్మాయి హాస్టల్ ఫీజు కు కావాల్సిన రూ. 15,000/ ఆర్థిక సహాయం అందించి సోమవారం తన ఊదరత్వాన్ని చాటుకున్నారు.ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి హోదాలో ఉండాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కోరారు.భవిష్యత్ లో ఏదైనా సహాయం కావాలంటే తనను ఆశ్రయించలని ఎమ్మెల్యే తెలిపారు.ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే సంజయ్ గాయత్రి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ దేశెట్టి రాజేష్, రవి కుమార్ యాదవ్, సిద్దయ్య, వెంకటి, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**-తబితా ఆశ్రమానికి క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసిన బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ రామగుండం నియోజక వర్గ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం రైల్వేస్టేషన్‌లోని తబితా ఆశ్రమంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమానికి క్వింటాల్ బియ్యం, నిత్యవసర సరుకులతోపాటు ఆశ్రమ చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, బిజెపి సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ, తోట కుమారస్వామి, అందె రాజకుమార్ చారి, జక్కుల నరహరి, సిలువేరు అంజి, కుడుముల సంజీవ్, కొసన సతీష్, కైబెరి తిరుపతి గౌడ్, ఆరేందుల లక్ష్మణ్, చిలువేరు కుమార్, జక్కన బాలు, బూడిద హర్ష, సిలారపు కళ్యాణ్ తదితరులున్నారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన బండ్ర జ్యోతి భర్త రాయమల్లు గత కొన్ని రోజులుగా తన ఇంటికి తాళం వేసి తన కొడుకు వద్ద రామకృష్ణాపూర్ గ్రామంలో ఉండటం వలన ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం ని పగలగొట్టి తన ఇంటి లోని బీరువాలో దాచిన రూపాయలు 52, వేలు నగదును మరియు 17 తులాల వెండి పట్టగొలుసులను ఎత్తుకెళ్లినారని బీర్పూర్ పోలీసులకు తెలియజేసి సోమవారం రోజున దరఖాస్తు ఇవ్వగా దొంగతనం జరిగిన ఇంటి పరిసరాలను పరిశీలించి వారి కుటుంబ సభ్యుల దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ సబ్బని రాజు తెలియజేశారు.

## చందుర్తిలో మొహరం పండుగ వేడుకలు

చందుర్తి జులై 7 ప్రభాతవార్త :

చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో మొహరం పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలో యువకులు పెద్ద పులుల వేషాలతో ఆకట్టుకున్నారు, పీరిలను గ్రామంలో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగించారు. గ్రామస్తులు పీరీలకు స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం గౌడ్, తిప్పని శ్రీనివాస్ తో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌లో రెడ్ కలర్ డే సెలబ్రేషన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ మన్నెమ్మ ఆదేశానుసారం సోమవారం మెట్పల్లి పట్టణం గాజులపేట అంగన్వాడి సెంటర్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలకి, తల్లులకు రెడ్ కలర్ డే సెలబ్రేషన్ చేయడం జరిగింది. దాంట్లో భాగంగా ఎరుపు రంగు ఉన్నటువంటి వస్తువులను, చూపిస్తూ ఎరుపు రంగును పిల్లలకు పరిచయం చేయడం జరిగింది.తదానంతరం పిల్లల ఎత్తులు బరువులు చూడడం జరిగింది.పిల్లలకు తల్లులకు పౌష్టికా ఆహారంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆయా శిరీష తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు

## మొబైల్‌ను అప్పగించిన ఎస్ఐ

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న పిట్టల మహేష్ ఎస్సైకి తెలుపగా మహేష్ యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నెంబర్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సిఈ ఐఆర్ . జివోవి.ఐఎన్ వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సిఈఐఆర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసి ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ మొబైల్ ఫోన్ ను రికవరీ చేసి సెల్ ఫోన్ ను సోమవారం ఎస్సై పోలీసు స్టేషన్ వద్ద బాధితునికి 18 వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ అందజేశారు అనంతరం ఎస్ ఐ దీకొండ రమేశ్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నట్లయితే వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్ ను వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ఫోను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రమేష్ తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణం కూల్చివేత

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలోని 9వ వార్డులో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన



నిర్మాణాన్ని ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు సోమవారం కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే.. ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్,ఆర్డీవో శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ మోహన్ ల ఆదేశాల మేరకు పట్టణంలో ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణమును ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సభ్యుల సమక్షంలో తొలగించడం జరిగింది.కాగా ఇట్టి నిర్మాణంను తొలగించుటకు పలు మార్లు మున్సిపల్ అధికారులు యజమానికి నోటీసులు జారీచేసినా.. పట్టించుకోకపోవడంతో అట్టి నిర్మాణమును మున్సిపల్ అధికారులు తొలగించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ టిపిఎస్ అశోక్,టీపీబీవో లు రాజేష్ ,యమున, నితిక,ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మొక్కలు నాట్నడతో పాటు,మొక్కల సంరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికమలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవము భాగంగా సోమవ్వార మున్సిపాలిటీ పరిధిలో,జాతీయ రహదారి పెద్ద గుండు సమీపంలో 300 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..చెట్లను నాటి వాటిని సంరక్షి ంపజేయాలనే ఉద్దేశ్యంతో,ఈకార్యక్రమం ద్వారా పట్టణంలోని 5వ వార్డ్ లో నేషనల్ హైవే పెద్ద గుండు సమీపంలో మొక్కలను నాటడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి ముందర మొక్కలు నాటాలని, వాటిని సంరక్షి ంచే బాధ్యత ప్రజలు తీసుకోవాలని,మనం మొక్కలు పెట్టినచో అవి మనకు ఆక్సిజన్ ఇస్తాయని తెలిపారు.మెట్పల్లి మున్సిపాలిటీని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని,నేషనల్ హైవే డివైడర్లపై ఉన్నటువంటి మొక్కలను ఎక్కడ లేని విధంగా కటింగ్ చేస్తూ సర్వసుందరంగా తయారు చేస్తున్నామని తెలిపినారు.ఈకార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు ముజీబ్,అశోక్, నరేష్, వనమహోత్సవ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్‌ను కలిసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సోమవారం మైనార్టీ నాయకులు కలిసి మెట్ పల్లి పట్టణానికి చెందిన అన్ని మసీదులకు గతంలో ప్రభుత్వం ద్వారా మెయింటెనెన్స్ కొరకు నిధులు వచ్చయి కానీ ఇప్పుడు రావడం లేదు. కావున మళ్ళీ మసీదులకు నిధులు ఇప్పించాలని మంత్రిని కోరారు. వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అన్ని మసీదులకు మెయింటైన్స్ కొరకు సంబంధించిన నిధులను మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు,షేక్ మహ్మద్,ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట గొడుగుల సాగు లాభదాయకం

ముత్తారం, ప్రభాతవార్త.

పుట్ట గొడుగుల సాగు లాభదాయకమని ఎంపిడిఓ ఎం.సురేష్ అన్నారు. ఎస్‌బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో పుట్ట గొడుగుల తయారీపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్‌బిఐ ఆధ్వర్యంలో 100 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న 18 నుంచి 45 సంవత్సరాల్లోపు వారికి పుట్ట గొడుగుల తయారీపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ట్రైనింగ్ అనంతరం వారికి సర్టిఫికేట్లను అందించడం జరుగుతుందని, అంతేగాకుండా ఎస్‌బిఐ బ్యాంక్ నుంచి లోన్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. ఇందుకు పది రోజులు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ఈ నెల 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య పిలుపునిచ్చారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోమవారం సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని తొమ్మిది కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అన్ని కార్మిక సంఘాలు మద్దతుగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు



వర్కోలు మల్లయ్య,హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు సావనపెల్లి రాములు, రైతు సంఘం నాయకులు సామ నరసింహ రెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సావనపెల్లి ప్రభాకర్,జేరిపోతు పోచయ్య, కుంబాల పోచమ్మ, న్యాత కనకయ్య, బత్తుల ఎల్లం పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని పార్టీలకు అతీతంగా కార్యక్రమం చేపట్టారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాయత్రి ఫంక్షన్ హాల్లో ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజల మమేకంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలసికట్టుగా పోరాటం చేస్తే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. హక్కుల సాధనకై 31 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. రెండు రాష్ట్రాల విభజనకు ఎంతో కృషి చేశారని అతని కృషి ఫలితమే ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందన్నారు. ఉద్యమంలో నిలదొక్కుకొని ఎంతోమందికి అండగా నిలిచారని అత్యున్నత పద్మశ్రీ అవార్డు పొందడం హర్షణీయమన్నారు. ఉప కులాల వర్గీకరణ ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అసెంబ్లీ చరిత్రలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రతి ఒక్కరూ మర్చిపోకూడదని అన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు వెళితే గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బరుకుటం తిరుపతి, ఎర్రోళ్ల శంకర్, నరేష్, ఇరిగి బాను, ఇరిగి సందీప్, ఎర్రోళ్ల బూదయ్య, చంద్రమోళి లతోపాటు అఖిలపక్ష నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు పర్ష హనుమాన్లు, మండల కాంగ్రెస్, బిఆర్ఎస్ అధ్యక్షులు మహమ్మద్ హమీద్, పాప గారి వెంకట స్వామి గౌడ్, నాయకులు పెద్దవేని వెంకటి, లింగం యాదవ్ లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ ని కలిసిన బిఆర్ఎస్ పట్టణం అధ్యక్షుడు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణ పురపాలక సంఘం నూతనముగా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ని పట్టణ బిఆర్ఎస్ పార్టీ పక్షాన మర్యాదపూర్వకంగా పట్టణ అధ్యక్షులు చక్రపాణి కలిశారు. కమిషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి మ్యాన రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ అడ్డగట్ల మురళి , రాపల్లి లక్ష్మీ ్మనారాయణ , గడ్డం లతా భాస్కర్, కల్లూరి రాజు , కల్లూరి మధు, బత్తుల రమేష్ , బింగి రామాంజనేయులు , గడ్డం భగవాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో మొహర్రం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు సోమవారము సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. డబ్బు చప్పులతో పీరీలను ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పీరీలకు ఊదు, కొబ్బరి పేర్లు దట్టిలను సమర్పించారు. అనంతరం పీరీలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక నమాజ్ చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ముస్లిం సహోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలిని విద్యాశాఖ మంత్రి నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి. మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు . భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సమకృత సముదాయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి 8,158 కోట్ల రూపాయల పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం మీద ఏమాత్రం ప్రేమ లేదని అన్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ల కోసం కాలేజ్ చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి ని సిగ్గుచేటని , విద్యారంగంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాల పెల్లి మనోజ్ కుమార్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన జిల్లా కమిటీ సభ్యులు శివ, రాకేష్ నాయకులు దినేష్, జశ్వంత్, వినయ్,అరుణ్, శివ సాయి, మధు, అక్షయ, మనీషా, రుచిత ,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఘనంగా ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినాన్ని నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రములో అధ్యక్షుడు మంద రాజు జెండా ఆవిష్కరించారు.పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60 వ జన్మ దినం సందర్భంగా కేకు కట్ చేసి, టపాసులు కాల్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, విజయ్, భూమయ్య,గుండ్రేటి రాజు,పసుల వెంకట్,దేవదాసు,గన్నెరం నర్సయ్య,పట్నం మహేందర్, నాంపల్లి,సురేష్, బొడ్డు వెంకటేశం,నర్సింలు,గన్నెరం మల్లయ్య,మంద రాములు,జుట్టు వినోద్, లక్కపక శంకర్,విజయ్, ప్రశాంత్,రాగటి రమేష్ పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేయాలని రైతుల వినతి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మద్య మానేరు కుడి వైపు కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని రైతులు స్థానిక తహసీల్దార్ ఫరూఖ్ కు సోమవారం వినతిపత్రం అందించారు.మండలములోని వ ంపు ల,కిష్టారావుపల్లి,గాలిపల్లి,రంగపేట గ్రామాల రైతులు కలిసి విన్నవించుకున్నారు.వారు మాట్లాడుతూ ఇప్పటికే వరి నార్లు ముదిరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నీరు విడుదల చేయాలని లేని పక్షములో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని రైతులుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి వెంకట నర్సింహా రెడ్డి,రవీందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,పండుగ బాస్కర్,పెంటల నరేష్, చిమ్మరగొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండలంలో ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

వీర్నపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్ద రాశి భగ వంతం అధ్వర్యంలో 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినన్ని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ప్రజా ప్రతినిధులు పార్టి నేతలు కలుపుకొని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పిఎస్ జెండాను ఆవిష్కరించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం మండల సెస్ డైరెక్టర్ మడుగుల మల్లేశం, మాజి ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగం అంజయ్య, బిజేపి పార్టి మండల మాజి అధ్యక్షులు మల్లేశం,ప్రజా ప్రతినిధులకు,పార్టీల నేతలకు,ప్రజా సంఘాల నాయకులకు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, మాజి సుతారీ సంఘం అధ్యక్షులు దేవయ్య,మండల నాయకులు నరేష్, దేవరాజు,రాజం, గంగరాం,దేవయ్య , గంగ రాజు,బాబు, జలెందర్, చిన్న రాజం,రాజం, రాములు,శంకర్, నాంపల్లి,కృష్ణ, శంకర్,అశోక్, సంజీవ్,రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

*.తంగళ్ళపల్లిప్రభాత వార్త:*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు.అలాగే మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుకు కట్టుబడి పని చేస్తామన్నారు.ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సావనపెల్లి బాలయ్య,చదల రాకేష్,మల్యాల లక్ష ్మణ్,గుండు ప్రేమ్ కుమార్,పసుల దుర్గయ్య,మునిగే శంకర్,ఎడ్ల రావి,అవునూరి వెంకట్ రాములు,కురుమ రాజయ్య, ముగ్రేపల్లి భూమారాజు,చిట్యాల రాజశేఖర్,పూర్ణ చందర్,మల్లరపు నరేష్,ఆరేపల్లి బాలు,దుండ్రపెల్లి వెంకటేశంలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సాకారం

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సాకారం అవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో సోమవారం సీసీ రోడ్లు, డ్రైనేజీలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం లోకపేట, ముప్పిరితోట గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడిరగ్స్ అందజేసి ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలను పట్టించుకోకుండా ఇండ్లు మంజూరు చేయలేదని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దశలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని, మలిదశలోనూ అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు ఇప్పిస్తామన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, కొత్త



రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాలా సంతోష్ రావు, అర్షణపల్లి వెంకటేశర్ రావు, పెద్దపల్లి దేవరాజు, కోట కైలెలాయ్యు, శ్రవణ్ శ్రీనివాస్, మల్లేష్, కోర్కొంటి వెంకటేశగర్‌రావు, హోటల్ సత్తన్న, బూర్ల సత్యనారాయణ తదితరులున్నారు.

# బడుగు, బలహీన వర్గాలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

-లాభసాటి యూనిట్‌ను నెలకొల్పుకొని పది మందికి ఉపాధి కల్పించేలా ముందుకు సాగాలి
-పూచికత్తు లేకుండా రూ.10 కోట్ల వరకు రుణాలు
-జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రామచందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రామచందర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లిలో గల ఎంకెఆర్ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన సిజిటిఎంఎస్ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకంను సద్వినియోగం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ఒత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజ్ పథకం ద్వారా లక్ష రూపాయల నుండి 5 కోట్ల వరకు ఎటువంటి పూచికత్తు లేకుండా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. లాభసాటి యూనిట్‌ను నెలకొల్పుకొని పది మందికి ఉపాధి కల్పించేలా ఈ పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎం



నేషనల్ ఎజిఎం మూర్తి, ఎంఎస్ఎంఇ డిప్యూటీ డైరెక్టర్ దశరథ్, ఇండస్ట్రియల్ ఎడి కీర్తి కాంత్, ఎంఎస్ఎంఈ ఎన్జీవో మస్తాన్ ఖాన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, హెడ్‌డిఎఫ్‌సి, ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, పలు బ్యాంకులకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం కృషి చేస్తాం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్షేత్రంలోని స్థానిక బ్రాహ్మణ సంఘం భవన సమీపాన గల ఖాళీ స్థలంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ నిర్వహణకై స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆలయ అర్చకులు,వేద పండితులు అధికారుల సూచన మేరకు ఇటీవల స్వామి వారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని శ్రీ సచ్చిదానంద స్వామి కి చెందిన మఠం యొక్క స్థలంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని, సచ్చిదానంద స్వామి అనుమతితో వారికి వేరే స్థలాన్ని కేటాయించగా, మఠానికి చెందిన స్థలంలో ప్రతి ఏటా శ్రీవారి కళ్యాణం నిర్వహించుకునేందుకు శాశ్వత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలో అన్నదాన సత్రం ఏర్పాటుకు సైతం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్ ,వేముల రాజేష్ ,చీపిరిశెట్టి రాజేష్, దేవస్థానం పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద నివారణకు కృషి చేయాలి

**ఎస్పీ అశోక్ కుమార్**




జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా లో జరుగు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ లత ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ... రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరో ని ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంట రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో బాగంగా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదే విదంగా హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్టీఓ లు డిఎస్పీలు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ అధికారులు , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రోడ్లు భవనాల శాఖ, టిజిఈడబ్ల్యూఐడిసి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో డిఎంఎఫ్టి, ఇతర నిధుల నుంచి రోడ్లు భవనాలు ,శాఖ ద్వారా చేపట్టిన బ్రిడ్జి, రోడ్లు, ఆసుపత్రి, పాఠశాల భవనాలు, ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. టిజిఈడబ్ల్యూఐడిసి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన 102 అభివృద్ధి పనులను సమీక్షించిన కలెక్టర్ వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్అండ్‌బి భావ్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో దరువు క్యాంపులో గల జిల్లా పోలీస్ కార్యాలయంలోప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# నూతన వెండి బంగారు వర్తక సంఘం కార్యవర్గంను సన్మానించిన ఎమ్మెల్యే

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



ఇటీవల నూతనంగా ఎన్నికైన మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్ష కార్యవర్గాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం సన్మానించారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్షుడు బిజ్జారపు నవీన్, ప్రధానకార్యదర్శి తిప్పర్తి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు గాలిపెల్లి నాగరాజు, కోశాధికారి ఇల్లెందుల ఉదయ్,సహాయకార్యదర్శి తొగిటి నరేష్ తో పాటు కార్యవర్గ సభ్యులు తిప్పవరం అశోక్ తదితరులను ఎమ్మెల్యే సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజన్న జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ప్రారంభం

## పోలీస్ కమీషనర్  గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:








కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంగా రాజన్న జోన్ III స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థం, ప్రతిభ పెంపొందించుకునేందుకు ఈ ఖిపోలీసు డ్యూటీ మీట్ఖిను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్  గౌష్ ఆలం  పేర్కొన్నారు. నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత, నైపుణ్యం కనబరిచే విధంగా ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జూలై నెలలో వరంగల్ లో నిర్వహించనున్నారు. దానిలో భాగంగా  డీజీపీ ఆదేశాల మేరకు రాజన్న జోన్ పరిధిలోని కరీంనగర్, సిద్దిపేట పోలీస్ కమీషనరేట్లు, మెదక్, కామారెడ్డి , సిరిసిల్ల జిల్లాల పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో రాజన్న జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్  గౌష్ ఆలం  ముఖ్య అతిథిగా హాజరై డ్యూటీ మీట్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, విధుల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత సాధించే దిశగా ఈ డ్యూటీ మీట్ ఉపయోగపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు.సోమవారం రాజన్న జోన్ పరిధిలోని అధికారులు, సిబ్బందికి పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వాటిలో: .. సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్: ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్, ఒరల్ టెస్ట్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్, ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ (ప్రాక్టికల్ మరియు ఒరల్ టెస్ట్), క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ (ప్రాక్టికల్), పోలీస్ పోర్ట్రైట్ (ప్రాక్టికల్ మరియు రాత పరీక్ష), అబ్జర్వేషన్ టెస్ట్ (ప్రాక్టికల్ మరియు రాత పరీక్ష). .. యాంటీ సబాటేజ్ చెక్: వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్. .. కంప్యూటర్ అవేర్నెస్ కాంపి టీషన్: కంప్యూటర్ అవేర్నెస్, ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రా మింగ్ ఎబిలిటీ. .. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్: ట్రా కింగ్, ఎక్స్ప్లోజివ్, నార్కో టిక్స్, సెర్చ్. .. పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్. .. పోలీస్ వీడియోగ్రఫీ కాంపి టీషన్.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్కి ఎంపిక చేయబడతారని కమీషనర్ తెలిపారు.సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు, అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులను పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థం మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ లలో వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని, ఇక్కడ ఎంపికై రాజన్న జోన్ తరపున  జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి కరీంనగర్ కమిషనరేట్ కు, రాజన్న జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీ లు శ్రీనివాస్ జి, విజయ్ కుమార్, వాసాల సతీష్, వేణుగోపాల్, యాదగిరి స్వామి, రంగ నాయక్, పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

-ఎస్సై ఆర్ సాయికృష్ణ

చిగురుమామిడి, ప్రభాత వార్త:




చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం సమీపంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ను సోమవారం రోజున చిగురుమామిడి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ఆర్ సాయికృష్ణ జరిపిన తనిఖీల్లో ట్రాక్టర్ను నిలిపివేసి, అవసరమైన పత్రాలు లేనందున ఘటనపై కేసు నమోదు చేశారు. అనంతరం ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలం లో ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. శాంతి భద్రత ల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెహందీ వేడుకలు

మానకొండూర్,ప్రభాతవార్త :

మండలంలోని వెల్ది గ్రామా ప్రభుత్వ హైస్కూల్లో సోమవారం  ఆషాడ మాసం సందర్భంగా  మెహందీ  వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు మెహందీ ( గోరింటాకు) ను వారి చేతులపై డిజైన్లుగా వేసుకున్నారు. ఆషాడ మాసంలో  మహిళలు చేతులపై  మెహందీ వేసుకోవడం ఎంతో ఆనందం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో  హై స్కూల్ హెచ్ఎం  రాపల్లి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి ప్రాథమిక విద్యాలయాలను సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కటారి రేవతి రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం  కొత్తపల్లి గ్రామంలో గల ప్రాథమిక విద్యాసంస్థలను తనిఖీ చేశారు. పాఠశాలల ఆవరణలో గల వంటశాల వంటలు తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కొత్తపల్లి  ప్రాథమిక పాఠశాలలలో విద్యా కమిటీ చైర్ పర్సన్ సబ్బు  రాజ కుమారి సతీష్ అధ్యక్షతన పలు అభివృద్ధి పనులు జరగడం సంతోషకరమన్నారు. రాజకుమారి సతీష్ ల ప్రోద్భలంతోనే  ఈ కొత్త పల్లి ప్రాథమిక విద్యాసంస్థల సందర్శనకు రావడం జరిగింది. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వారి విధి నిర్వహణలో చక్కటి ప్రతిభను కనబరుస్తూ విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో పాటు విద్యను బోధించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ గురువులను ప్రశంసించారు. చైర్ పర్సన్ రాజకుమారి సతీష్ అభ్యర్థన మేరకు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులతో మాట్లాడి  సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

### రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్కు వినతి.

ఇతర గ్రామాల నుండి వచ్చు విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారని, కానీ గ్రామ పరిధిలో గల తెనుగువాడ ఎస్సీ కాలనీకి చెందిన విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం లేదని, దక్షి ణ మధ్య రైల్వే వారు గేటు మూసివేయకముందు ఈ రహదారి ద్వారా విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే వారని, కానీ ఇటీవల దక్షి ణ మధ్య రైల్వే వారి ఉత్తర్వులు మేరకు ఆ గేటు మూసివేయడం ద్వారా రైల్వే వారి అండర్ బ్రిడ్జి కిందుగా పాఠశాలకు చేరుకునేసరికి సుమారుగా మూడు, నాలుగు కిలోమీటర్ల దూరాన్ని భరించవలసి వస్తున్నదని, దీనివలన తమ పిల్లలను పాఠశాలలో చేర్చడానికి పాఠశాల వదిలిపెట్టిన తర్వాత ఇంటికి తీసుకొని వచ్చు డానికి చాలా కష్టంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రవాణా సౌకర్యం ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలలో చేర్పించాలనుకుంటున్నామని, ఇదే జరిగినట్టయితే ఈ పాఠశాలలో సగానికి పైగా విద్యార్థిని విద్యార్థులు తగ్గుతారని చైర్ పర్సన్ రాజకుమారి సతీష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.




## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు బిర్లా విద్యార్థి ఎంపిక

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు కరీంనగర్ బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ భబిత విశ్వనాథన్, పాఠశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి సుంకరి మురళీధర్ సోమవారం తెలిపారు. ఇటీవల గోదావరిఖని లో జరిగిన జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన  10వ తరగతి విద్యార్థినీ  అనర్విన్య వెంగలదాసు 16 సంవత్సరాల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి 12 వరకు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం విద్యార్థిని,పాఠశాల ఫుట్ బాల్ కోచ్ లు అనుష్, సాయికిరణ్ ను ఛైర్మెన్ దాసరి ప్రశాంత్ రెడ్డి , ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ  దినోత్సవం వేడుకల్లో  మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మానకొండూరు మండల కేంద్రంలో  ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ దండోర వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల సందర్భంగా  ఎమ్మార్పీఎస్ దినోత్సవం వేడుకలను నిర్వహించుకోవడం  జరుగుతుందన్నారు. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ఫలితమే  రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను అమలు చేసిందని కొనియాడారు. మందకృష్ణ మాదిగ  పేద ప్రజల సంక్షేమం కోసం  ఎనలేని  పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం నాయకులు రోడ్డ అంజయ్య, కిన్నెర కొమురయ్య, గసిగంటి మల్లికార్జున్, రామగిరి ఆంజనేయులు, కొండ్ర సతీష్ కుమార్, బుర్ర రాజేందర్, రోడ్డ నవీన్, గూపాల రాజేందర్  నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చందుర్తి,జులై07: ప్రభాత వార్త:

చందుర్తి మండల కేంద్రంతో  సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జెండాను మండల అధ్యక్షుడు లింగంపల్లి బాబు ఆవిష్కరించారు.అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన సందర్భంగా కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల పితామహుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.

## ఉప్పల్, కమలాపూర్ గ్రామపంచాయతీలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ బృందం ఆకస్మిక తనిఖీ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

సోమవారం కమలాపూర్ మండలంలోని ఉప్పల్, కమలాపూర్ గ్రామ పంచాయతీలను స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ బృందం అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ జి. సురేష్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ సూపర్వైజర్ వి. మధుకర్, రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్స్ ఆర్. రాజు, కె. రేవంత్ ల నేతృత్వంలో తనిఖీ చేశారు. ఈ తనిఖీ బృందం ఉప్పల్, కమలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీలు, అంగన్ వాడీలు, ప్రభుత్వ ఆసుపత్రులు, సంతలు, బస్టాండ్లు, కమ్యూనిటి మరుగుదొడ్లు, కమ్యూనిటి ఇంకుడు గుంతలు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ మొదలైన అంశాలను పరిశీలించారు. అదనంగా గ్రామాలలోని 16 గృహాల యొక్క పరిశుభ్రత, ఆ గృహాలలోని నీటి నిర్వహణను కూడా పరిశీలించారు. ఈ పరిశీలన అనంతరం వైద్యాధికారులు, స్వచ్ఛ సర్వేక్షన్ బృందంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంస్థలన్నింటిలో తప్పనిసరిగా



నీటి నిర్వహణకు సంబంధించి ఇంకుడు గుంతలతో పాటు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్శనలో స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, ఉప్పల్ పరిధిలో వైద్యాధికారి సంయుక్త, కమ్యూనిటి హెల్త్ సెంటర్ సూపరిండెంట్ నరేష్, కమలాపూర్ వైద్యాధికారి నాగరాజు, రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రమణారెడ్డి, శ్రీనివాస్, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయల్ బేకరి పై అధికారులు చర్యలు తీసుకోవాలి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్ లో గల రాయల్ బేకరి లో తిను బండారాల పై ఎలాంటి తయారి, ఎక్స్పైరీ తేదీలు లేని తినుబ ండారలను విక్రయిస్తున్న బేకరీ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు కోరారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణానికి రోజు వేలాదిమంది విద్యార్థులు, వివిధ రకాల ప్రజలు పనుల నిమిత్తం వస్తూ ఉంటారని స్నాక్స్ రూపకంగా ఆకలి తీర్చుకునేందుకు బేకరీ కి వెళ్తే తినుబండారాలపై ఎలాంటి తయారు చేసిన తేదీ ఎక్స్పైరీ అయ్యే తేదీలు లేకుండా అమ్ముతున్నారని అన్నారు. ఇలాంటి అమ్మకాల వల్ల పేద ప్రజలు, విద్యార్థుల ఆరోగ్యాలు రోగాల బారినపడుతున్నరని, అలాగే ఆసుపత్రుల పాలవుతారని అన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్థానిక ఎమ్మార్వో, ఫుడ్ ఇన్స్పెక్టర్ స్పందించి తనిఖీలు నిర్వహించి నాణ్యతలేని తినుబండారాలు అమ్మే, బేకరీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మాడ జయలక్ష్మి చూపు సజీవం

### -నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన నేత్రదాత

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణానికి చెందిన మాడ జయలక్ష్మి (72) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. తణుకు రాజు సమాచారం మేరకు మృతురాలి కుమారుడు మాడా రాజ్ కుమార్ కి సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి నేత్రదానంపై అవగాహన కల్పించగా కుమారుడు రాజ్ కుమార్, వారి కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి, సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి



హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు, కోడలు మాడ రాజ్ కుమార్ స్వప్న, కూతుల్లు, అల్లుల్లు చిదురాల భారతి నాగేందర్, బిజ్జాల నిర్మల వెంకటేశ్వర్లు, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండల కేంద్రంలో 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సోమవారం మండల ఎమ్మార్పీఎస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల ఇంచార్జీ దేవునూరి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రవీందర్, జిల్లా నాయకుడు అంబాల మధునయ్య లు మాట్లాడుతూ పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత మంద కృష్ణ మాదిగ వర్గీకరణ కోసం చేసిన కృషిని కొనియాడారు.

### -- ఘనంగా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు...

వీణవంక మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఇంఛార్జి దేవునూరి రవీందర్ ఆధ్వర్యంలో మండల నేతలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ కొమురయ్య, ఎమ్మార్పీఎస్ నేతలు రాజేంద్ర ప్రసాద్, రాజు, రాజేష్, మహేందర్, అశోక్ తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో హిమ్మత్ నగర్ గ్రామస్థుల ఫిర్యాదు



*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామస్థులు తమ రెవెన్యూ గ్రామమైన కొండపాక ఇసుక రీచ్ ద్వారా ఇసుక లారీ లు మా గ్రామం నుండి రవాణా జరుగుతున్నందున ఆ గ్రామస్తులు ఇసుక లారీలలో పనిలో మాకు సగం రోజులు ఉపాధి కల్పించాలని సోమవారం అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసిలు గెల్లు మల్లయ్య, నల్ల మమత తిరుపతి రెడ్డి, మాజీ విండో చైర్మన్ సమ్మయ్య, బిజెపి నేత తిరుపతి రెడ్డి లతో పాటు తదితరులు కరీంనగా జిల్లా కేంద్రంలోని ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు.




## ఘనంగా బోనాల జాతర వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో తెలంగాణ ప్రాంతంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాల పండుగ వేడుకలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత, విఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప ప్రతీక అని, మతసామరస్యానికి నాంది పలికిన విశిష్ట వేడుకలని అన్నారు. బోనాలు మన సంస్కృతికి చిహ్నాలని అన్నారు. పాఠశాల ఆవరణలో అందంగా అలంకరించినటువంటి అమ్మవారి విగ్రహం వద్ద జ్యోతిని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన అమ్మవారి నృత్యాలు, పోతురాజు వేష దారణలు అందరిని అలరించాయి. విద్యార్థులు ప్రదేశించినటువంటి గ్రామదేవతల వైభవం నృత్య ప్రదర్శన ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో సహకార సంఘాలపై అవగాహన కార్యక్రమం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



సహకార సంఘాలపై హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో సోమవారం జూపాక సింగిల్ విండో ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని సహకార సంఘాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో సహకార సంఘాల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్, హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు పవన్, కార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

మాలల మనోభావాలను దెబ్బతీసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పరకాల సమ్మయ్య గౌడ్ లపై హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో సోమవారం మాల మహానాడు నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్నమదాసు తల భాగంలో కౌశిక్ రెడ్డి తల ఫోటో పెట్టి మాల కన్నమదాసు ను, మాలలను అవమానపరుస్తూ మాలల మనోభావాలను దెబ్బతీసే విధంగా వాట్సాప్ గ్రూప్ లలో ఫోటోలను సర్క్యూలేట్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సొల్లు బాబు, సందమల్ల నరేష్, మాల స్టూడెంట్ జాక్ చైర్మన్ మాదాసు రాహుల్, శీలం రాజు, పసుల స్వామి, జంగ అనిల్ కుమార్, తొగరు విజెందర్, ముక్క రమేష్, తాడెం నాగరాజు, ముక్క రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అసమ్మతి కార్యకలాపాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా పేరు తెచ్చుకున్న గుజ్జుల

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గత 30 ఏళ్లుగా గుజ్జుల రామకృష్ణారెడ్డి బిజెపి పార్టీని తమ వ్యక్తిగత సంస్థగా నడుపుతూ, అసమ్మతి కార్యకలాపాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా పేరు తెచ్చుకున్నారని పెద్దపల్లి బిజెపి నాయకులు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యక్తిగత రాజకీయం కోసం బీజేపీని తాకట్టు పెట్టిన గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గానికి మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. ఒకప్పటి కేంద్ర మంత్రి విద్యాసాగర్ రావుని టార్గెట్ చేసి తన స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం బ్లాక్ మెయిల్‌కు పాల్పడి, తర్వాత బండి సంజయ్‌పై కూడా అసమ్మతి రాజకీయాలకు తెరతీసి గుజ్జుల, ఇప్పుడూ అదే కుట్రచేసి పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని అన్నారు. గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయుల బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌లు, పెద్దపల్లి వ్యాపారులను వేధించడం వంటి చర్యల వల్ల పార్టీ పరువు దెబ్బతిన్నదనే విషయం పెద్దపల్లి ప్రజలందరికీ, కార్యకర్తలకు తెలిసిందేనని అన్నారు. కార్యకర్తల శ్రమను దోచుకుని, వారి రక్తమాంసాలపై ఆస్తులను కూడబెట్టుకున్న వ్యక్తి గుజ్జుల రామకృష్ణా రెడ్డి అని విమర్శించారు. పార్టీ క్రమశిక్షణకు తూట్లు పొడిచేలా వర్గపోరుతో పెద్దపల్లిలో బీజేపీ పతనానికి కారణమవుతున్న గుజ్జుల, ఆయన అనుచరుల కార్యకలాపాలను రాష్ట్ర



నాయకత్వం వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకి నిజమైన అంకితభావంతో సేవ చేస్తున్నదని తామని, ఇటువంటి అవినీతిపరులు, పార్టీ శత్రువుల విమర్శలకు భయపడేది లేదని అన్నారు. ప్రజల మద్దతుతో, పార్టీ నియమ నిబంధనలతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు శిలారపు పర్వతాలు, పట్టణ, మండల అధ్యక్షులు రాకేష్, వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్, చిలువెరు సంపత్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, చిలుక తిరుపతి, తంగెడ రాజేశ్వరరావు, ఈర్ల శంకర్, సంపత్ రావు, శ్రీకాంత్, కిరణ్, గుడ్ల సతీష్, ఒల్లే తిరుపతి, తీర్థాల కుమార్, మెరుగు సరంగం, తోట శ్రీధర్, బొడ్డుపల్లి కుమార్, ముంజ రాజేంద్రప్రసాద్, సబ్బు మల్లయ్య తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీక రించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10 గంటల జీవో సంగతేందో కార్మిక మంత్రి చెప్పాలి

## ఎన్టీపీసీ కార్మిక సంఘాల జెఏసి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కూడా మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు జరుపుతున్న పరిస్థితి ఉన్నదని, పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే 10 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే విధంగా రాష్ట్రంలో 281 జీవోను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ 282 జీవో సంగతేందో చెప్పాలని ఎన్టీపీసీ కార్మిక సంఘాల జెఏసి నాయకులు ప్రశ్నించారు. ఎన్టీపీసీ కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఎన్టీపీసీ రామగుండం ప్లాంట్ లేబర్ గేట్ వద్ద సోమవారం జరిగిన గేట్ మీటింగ్‌లో నాయకులు సిహెచ్.ఉపేందర్, తోకల రమేష్, కె.విశ్వనాథ్, ముద్దసాని దామోదర్ రెడ్డి, రాధారపు రాజమల్లయ్య, జూపూడి జయసింహ, రెడపాక లక్ష్మణ్, పుల్లూరి నాగభూషణం, ఆర్.రాజమల్లయ్య, చింతల సత్యం, దగ్గుల సత్యం మాట్లాడారు. మోడీ విధానాలను బలంగా ప్రతిఘటించాల్సిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అమలు జరిపే విధంగా అడుగులు వేయడం దురదృష్టకరమని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాల రాస్తే కార్మిక వర్గం క్షమించదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ నెల 9 సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనివిధానాన్ని ప్రవేశ పెడుతూ జారీ చేసిన జీవో నెంబర్ 282 దేశభక్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టిపిసి కార్మికులంతా ఈ నెల 9 సార్వత్రిక సమ్మెలో పాల్గొని ఐక్యతను ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జీవో నెంబర్ 281 కాఫీ ప్రతులను మేడిపల్లి సెంటర్ వద్ద దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఈసంపల్లి రాజేందర్, శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం, సుబ్బరాజు, పుల్లూరి నాగభూషణం, రాయమల్లు, పెండ్యాల ఓదెలు, మార్త రాములు, తూళ్ల శంకర్ తదితరులున్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-సింగరేణి కార్మిక సంఘాల జెఏసి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఈ నెల 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్, బేస్ వర్క్ షాప్‌లో సోమవారం ఉదయం షిఫ్ట్‌లో జరిగిన గేట్ మీటింగ్ మాట్లాడారు. ఈ నెల 9న తలపెట్టిన ఒక్కరోజు సార్వత్రిక సమ్మె ప్రాముఖ్యత గురించి కార్మికులకు వివరించి కార్మికులందరూ కచ్చితంగా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అధ్యక్షతన గేట్ మీటింగ్‌లో టిబిజికెఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, జిట్ట్కు శ్రీనివాస్, ఎఐటియుసి గని పిట్ కార్యదర్శి డిటిరావు, శేఖర్ సంజీవ్, ఐఎన్‌టియుసి గని పిట్ కార్యదర్శి జి.వెంకటస్వామి, బ్రాంచ్ కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు, నాయకులు జక్కుల దామోదర్ రావు, సదానందం, సయ్యద్ సలీం, ప్రవీణ్ రెడ్డి, రామచందర్రావు, రాజన్న, సిఐటియు నాయకులు గోపాల్, హెచ్‌ఎంఎస్ నాయకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటి లో సీట్లు సాధించిన ఓదెల మోడల్ స్కూల్ విద్యార్థులు

ఓదెల ప్రభాతవార్త:




ఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో చదివిన విద్యార్థినిలు ఐఐఐటి బాసరలో సీట్లు సాధించిన విద్యార్థినిలు పర్ష అభిజ్ఞ కొలనూర్, బుద్దె తన్మై ఓదెల విద్యార్థులకు ఐఐటి సీట్లు రావడం పట్ల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయ బృందం ఆనందం వ్యక్తం చేశారు ఇది ఓదెల మండలానికి గర్వకారణం అని తెలుపుతూ సీట్లు సాధించిన విద్యార్థినిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముత్తారం మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిరవ్హఇంచారు. అదేవిధంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కాసిపేట మధునయ్య, మండల ఉపాధ్యక్షుడు మేదరి శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుముల వంశీ, గ్రామ ఉపాధ్యక్షులు ఇనుముల రవీందర్, యూత్ అధ్యక్షులు రామిండ్ల శ్రీశైలం, ఇనుముల శ్రీనివాస్, ఇనుముల పోచం, ఇనుముల పవన్ తదితరులున్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహనీయులను స్మరించుకున్నారు ఈ సందర్భంగా సంఘం నాయకుల ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల వెంట భారీగా ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరం ఎస్సీ కుల సంఘం అధ్యక్షులు మాట్ల కుమార్ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించినారు అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మాదిగ హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ ప్రారంభించి నేటికీ 30 సంవత్సరములు పూర్తి చేసుకొని 31 వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని మన హక్కుల కొరకు పోరాడి అమరులైన మహనీయులకు వందనాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్,అంబేద్కర్ సంఘ నాయకులు తాళ్లపల్లి సునీల్ కుమార్, రాచర్ల ఓదెలు,మాట్ల కుమార్, కొండ్ర లక్ష్మణ్, రాచర్ల రమేష్, రాచర్ల ప్రభాకర్, రేగుల సదానందం, గోషిక నర్సింగ్, రాచర్ల నవీన్, గోషిక గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రానున్న 3 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా పెద్దపల్లి జిల్లాలో జ్యూలై 7 నుంచి జ్యూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సాంబయ్య పల్లి , అర్నకొండ లో స్వచ్ఛత పై సర్వే

చొప్పదండి ప్రభాతవార్త,

గ్రామాలన్నీ స్వచ్ఛంగా విలసిల్లాలనే సంకల్పంతో స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో భాగంగా పారిశుధ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వ సర్వే బృందం.ఆధ్వర్యంలో ఖిఆకాడమీ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ఖి అనే సంస్థ నుంచి ఇన్వెస్టిగేటర్స్ రాణి, రజిత మండలం లోని సాంబయ్య పల్లి ఆర్నకొండ గ్రామాలలో ప్రతినిధులు పర్యవేక్షణ చేశారు. చెత్త సేకరణ తీరు, పారిశుధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వ సంస్థల పనితీరు తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్డు లో ఎరువుల తయారీ, ప్లాస్టిక్ వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, శుద్ధ మైన తాగునీటి సరఫరా, పచ్చదనం, ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య పరిస్థితి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాల అమలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్కులు కేటాయిస్తూ సర్వే నిర్వహించారు. గ్రామంలో 16



నివాస గృహాలను సందర్శించి వారి అభిప్రాయాలను క్రోడీకరించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఎం జిల్లా కో ఆర్డినేటర్స్ రమేష్, వేణు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రేగులపాటి వేణుగోపాల్ రావు ,మండల పంచాయతి అధికారి రాజగోపాల్, పంచాయతి కార్యదర్శు లు ఎ.శ్రీనివాస్, జయరాజ్, స్వరూప, ప్రభాకర్,సల్మాన్ ఖాన్, వాహీజ్ , అనిల్, మునిగాలసాయి కృష్ణ, టి.శ్రీనివాస్, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్, ఉపాధ్యాయులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

## మల్యాలలో ఘనంగా మొహర్రం వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండల కేంద్రంలో సోమవారం మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ పండుగ సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న పీరీల వద్ద పలువురు భక్తిశ్రద్ధలతో వచ్చి తమ మొక్కులు చెల్లించు కున్నారు, వేడుకలలో భాగంగా పులి వేషాధారణ తో పాటు పలు రకాల వేషాలతో వీరిల వద్ద మొక్కులు తీసుకున్నారు,కాగా,కొందరు అంగడి బజార్ వద్ద పులి వేషధారణలో అత్యుత్సాహం తో మేకలను కొరికి గంటల తరబడి మల్యాల లో పోటా పోటీగా గంతులు వేయడం సోషల్ మీడియాలో వైరల్ కాగా, వేడుకల తీరుపై గ్రామంలో కూడా చర్చనీయాంశంగా మారగా, పలువురు నుండి విమర్శలు రావడంతో పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టుసమాచారం,

## ఘనంగా గోరింటాకు మహోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో ఆషాడమాసము సందర్భంగా శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప సేవా సమితి మహిళా సభ్యులు ఘనంగా గోరింటాకు పూజ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బొడిగె వెంకటేష్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ఎంతో వైభవంగా గోరింటాకు పండగ ఉత్సవాలను మహిళా సభ్యులు శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం లో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గోరింటాకు పూజ మహోత్సవంలో పాల్గొన్న మహిళా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. హనుమాన్ భజ మండలి సభ్యులు భజన సంకీర్తనలతో ఆకట్టుకున్నారు. అనంతరం అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ బొడిగె వెంకన్న, ఎలిగేటి రామ లక్ష్మణ్, క్యాషియర్ దండె సత్యానంద్, పిట్టల సత్యం,మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మాజీ కౌన్సిలర్లు నలు మాచు జ్యోతి రామకృష్ణ, దండ జమున, కొత్తూరు స్వతంత్ర భారతి, దండెరమ, దండ రాజయ్య, చీకట్ల లచ్చయ్య, గోపాల్ రెడ్డి, లక్ష్మణ్, బండారి వీరమల్లు, మహేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ రెడ్డి సంఘం అధ్యక్షునిగా సింగిరెడ్డి భూమిరెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గ్రామానికి చెందిన సింగిరెడ్డి భూమిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు ప్రధాన కార్యదర్శిగా గోపి జనార్దన్ రెడ్డి ఉపాధ్యక్షు లుగా నోముల రాజిరెడ్డి కోశాధికారిగా నర్ర ప్రభంజన్ రెడ్డి ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం సంఘ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు తన ఎన్నికలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు

## మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఔదార్యం

చొప్పదండి ప్రభాతవార్త,

మధురమ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన పది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై నరేష్ రెడ్డి,ఎంఈఓ మోహన్ హాజరై విద్యార్థులకు బహుమతులు అందిం చారు. అనంతరం ఎస్సై నరేష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ చెడు వ్యసనాలను,చెడు స్నేహాలను వదలండి ఎంచుకున్న లక్ష్యాలకు చేరువకండి అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు.టీనేజ్ వయసులో కలత కన్ఫ్యూజన్ ఒత్తిడిలు సహజమని పెద్దలు ఉపాధ్యాయుల సలహాలు తీసు కోవాలని సూచించారు. ఎంఈఓ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మధురమ్మ ట్రస్ట్ బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. మండల టాపర్స్ గా నిలిచిన



ముగ్గురికి 1500 నగదు ప్రోత్సాహం అందించారు.చొప్పదండి గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయుడు ర్యాకం మహేష్ స్కూల్ టాపర్గా నిలిచిన విద్యార్థిని హర్షిని కి ..10000 నగదు ప్రోత్సాహకం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నిమ్మలసుధాకర్ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షునిగా బొడిగె అజయ్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల ఫోటో ,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బొడిగె అజయ్ కుమార్ గౌడ్ ని అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికలో ఉపాధ్యక్షుడిగా నెల్లి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అనుమాండ్ల మహేష్, కోశాధికారిగా సింహాచలం కన్నా, ప్రచార కార్యదర్శిగా వడ్లురి శశి, ముఖ్య సలహాదారులుగా తాటి పెల్లి శివకుమార్, సిరిపురం శ్రీనివాస్ ,సామల కిషోర్, మాచర్ల శ్రీనివాస్, గజ్జల రమేష్, ఉడుత రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బోడి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ని తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారుసమావేశంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం

మల్యాల, ప్రభాతవార్త మల్యాల క్రాస్ రోడ్ వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు నలవాల సంజీవ్ జెండా ఆవిష్కరణ చేశారు, వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జాతికి జాతిపితలాగా ఉండి వర్గీకరణ సాధించారని కొనియాడారు, కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మోత్కుల నరసయ్య, ప్రధాన కార్యదర్శి గుడిసె రవి, అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు మల్యాల ఈశ్వర్ తోడేటి బాబు మునుగూరి శంకర్, పూదూరి స్వామి ,సిద్ధంకి లింగయ్య పాల్గొన్నారు,

**మానాలలో,,,,,,,**మండలంలోని మానాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరణ చేశారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంజీవ్, గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్ నాయకులు ఎడపల్లి రాజన్న, మాజీ ఎంపిటిసి రాజన్న, గంగమల్లు, గణేష్, బెజ్జంకి గంగయ్య, గంగస్వామి రాజయ్య ,శ్రీనివాస్ పాల్గొన్నారు,



## (కె.జి.బి.వి.ఆదర్శ పాఠశాలల) ఇంటర్వ్యూల పూర్తి

..ఎన్. శ్రావణ్ కుమార్ మండల విద్యాధికారి బోయినిపల్లి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ పోస్టు హెడ్ కుక్ 1 మరియు ఆదర్శ పాఠశాల లో నాన్ టీచింగ్ అసిస్టెంట్ కుక్ 2 గల వాటికి మండలంలోని మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు తేది 25.06.2025 నుండి 27.06.2025 (03) దరఖాస్తులు స్వీకరించగా గడువు తేది లోపల 10 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తేది 07.07.2025 సోమవారం రోజున మండల విద్యాధికారి కార్యాలయం బోయినిపల్లి లో త్రిమెన్ కమిటీ ఆధ్వర్యంలో లో ఇంటర్వ్యూ నిర్వహించ నైనది. ఇట్టి ఇంటర్వ్యూ కి 10 మంది దరఖాస్తు చేసుకోగా (08) మంది మాత్రమే హాజరు కావడం జరిగింది. ఇట్టి ఇంటర్వ్యూ లో తహసీల్దార్ నారాయణరెడ్డి , మండల పరిషత్ అభివృద్ధి ఎంపీడీవో జయశీల ఆద్వర్యం లో జరిగినవి. దరఖాస్తు దారులను విడి విడిగా పలు ప్రశ్నలు వేయడం జరిగింది. త్రిమెన్ కమిటీ వారు వారి అభిప్రాయం మేరకు మార్కులు వేసి ఎంపిక ప్రక్రియ నిమిత్తం జిల్లాకు పంపించడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్ తెలిపారు.

# రోడ్డు పనులను అడ్డుకున్న అటవీ అధికారులు

## ఇబ్బందుల్లో వాహనదారులు

ప్రభాతవార్త కొనరావుపేట:

ప్రభుత్వం అనుమతించిన రోడ్డును అటవీ అధికారులు అడ్డుకున్న సంఘటన కొనరావుపేట మండలం శివంగలపల్లె గ్రామంలో నీ ప్రధాన రోడ్డు శివంగలపల్లె నుండి రాగట్లపల్లె వరకు 2021లో పీఎంజిపై నిధులు 368.30 కోట్ల తార్ రోడ్డు మంజూరు అయ్యింది అప్పుడే కాంట్రాక్టర్ రాగట్ల పల్లె నుండి అక్కపల్లి వరకు రోడ్డును పోసి వదిలిపెట్టాడు మళ్లీ2024 కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ రోడ్డు పనులు ప్రారంభించి శవంగాలపల్లి వరకు తార్ రోడ్డు వేశారు మధ్యలో 600 మీటర్ల రోడ్డును అటవీ అధికారులు రోడ్డు వేయకుండా అడ్డుకున్నారు మాకు అనుమతి వచ్చేంతవరకు ఈ రోడ్డు పనులు కొనసాగించవద్దని కాంట్రాక్టర్ కు చెప్పి రోడ్డు పనులను నిలిపివేశారూ అప్పటినుండి ఇప్పటివరకు మధ్యలో రోడ్డు గుంతలుగా ఏర్పడి వాహనదారులకు ఇబ్బందిగా మారింది ఈ రోడ్డు గత 50 సంవత్సరాల క్రితం నుండి ఈ రోడ్డు ఉందని ఇప్పుడు అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయమై జిల్లా కలెక్టర్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీనివాస్ కలుగజేసుకొని వెంటనే రోడ్డు పనులు ప్రారంభించేలా చూడాలని గ్రామస్తులు మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### అనుమతి ఉంటేనే రోడ్డు పనులు

**-అటవీ అధికారి మోహన్ లాల్**

అటవీ అధికారుల నుండి అనుమతి వస్తేనే



రోడ్డు పనులు ప్రారంభమవుతాయని అప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభం కావని మా అటవీ భూమిలో రోడ్డు వేస్తున్నారని అందుకే అడ్డుకున్నామని అటవీ శాఖ నుండి అనుమతి వచ్చేంతవరకు రోడ్డు పనులు నిలుస్తాయని అన్నారు

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం దినోత్సవం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం జండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాజశేఖర్ మాదిగ బొల్లె బాబు మాదిగ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి జూలై 7 తేదీన 31 సంవత్సరాలుగడుస్తున్నాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 జులై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్యమం, ఎస్సీ ల వర్గీకరణ కొరకు సమాజం అందించిన సంఘీభావం మద్దతుతో విజయాన్ని సాధించడం జరిగింది అదే సందర్భంలో కులం కోసం ఏర్పడ్డ సంఘమైనప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో మానవీయకోణంతో ప్రభుత్వాలతోవిరోచితమైన పోరాటాన్ని కొనసాగించి, ఆరోగ్యశ్రీ , వృద్ధులు వికలాంగులు వితంతువులు, పెన్షన్ల పెంపుతో పాటు, 6 కిలోల బియ్యం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను యధావిధిగా కాపాడు కోసం, మహిళలపై రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 33ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు చందనగిరి గోపాల్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు కుమ్మరి రవి మాదిగ ప్రధాన కార్యదర్శి బోడ్డు శంకరయ్య మాదిగ చంద్రగిరి గోపన్న మాజీ ఎంపీటీసి తైదల రాజయ్య మాదిగ తైదల చంద్రయ్య మాదిగ తైదల శ్రీనివాస్ మాదిగ బోల్లె రాజయ్య మాదిగ బద్రయ్య మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- ఎంఆర్పిఎస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడలోని చెక్కపల్లి బస్టాండ్ వద్ద ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఎంఆర్పిఎస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ జరగాలని 31 సంవత్సరాలుగా పోరాటం చేశారని అన్నారు. ఎంఆర్పిఎస్ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన మరుక్షణహే భారత దేశంలోనే




మొట్టమొదటిసారిగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా వర్గీకరణ అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ, మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రొటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎన్.రాజేందర్, గొట్టం గిరి, ఆలయ సిబ్బంది ఉన్నారు.



# వేములవాడ వార్త

## వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ ఎక్సైజ్ స్టేషన్లో రేపు మంగళ వారం డి పి ఈ ఓ ఆదేశాల మేరకు వాహ నాల వేలం పాట నిర్వహి స్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన ఏడు ద్విచక్ర వాహనాలను మంగళవారం ఉ. 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనవలసిన వారు వాహన రుసుముపై 50!! ఈఎండి కట్టాలని తెలిపారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ.1.99కోట్లు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం 25 రోజుల హుండీ ఆదాయం 1,99,84,960 రూపాయలు వచ్చిందని ఆలయ ఈవో రాధాబాయి తెలిపారు. సోమవారం రాజన్న ఆలయ హుండీ లెక్కింపు చేపట్టారు. ఎస్పిఎఫ్, హోంగార్డు సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు. శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. నగదు 1,99,84,960 రూపాయలు రాగా, మిశ్రమ బంగారం 188 గ్రామాలు, మిశ్రమ వెండి 14 కిలోల 300 గ్రాములు సమకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసి కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చందుర్తి,జూలై 07: ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ అన్నారు.ఈ నెల 9న నిర్వహించ తలపెట్టనున్న సమ్మెకు సహకరించాలని సోమవారం మండల విద్యాధికారి వినయ్ కుమార్ కు కార్మిక సంఘం నేతలు సమ్మె నోటీస్ ను అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల ను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో కనీస గౌరవ వేతనం పది వేలు ఇస్తానని గద్దనేక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వాపోయారు. కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాల వైఖరికి నిరసనగా ఈనెల 9న జిల్లా కేంద్రంలో నిర్వహించే సమ్మెను మధ్యాహ్న భోజన కార్మికులు విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యన భోజన కార్మికులు ఉన్నారు.



మంథని వార్త

## ఘనంగా ముగిసిన అఖండ భజన



చందుర్తి జులై 7 ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో శ్రీ మహాలక్షి ్మ ఆలయంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన అఖండ భజన కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు ముగిసింది, 24 గంటల పాటు సాధు సజ్జనభజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు, 21 సంవత్సరాల నుండి అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బాసెట్టి భాస్కర్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురుస్తూ పాడి పంటలు పండాలని ఈ భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అఖండ భజనకు సహకరించిన సాధు సజ్జన భజన మండలికి, గ్రామ ప్రజలకు, కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిశెట్టి రాజు, తిప్పని శ్రీనివాస్, పులి సత్తయ్య, రాజూరి జనార్ధన్, గోపాలస్వామి, శంకరయ్య, మల్లయ్య, తిరుపతి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పంప్ హౌజ్ నీటిని ఎత్తిపోసి పంట పొలాలకు సాగునీరు అందించాలి

### మాజీ ఎమ్మెల్యే, కోరుకంటి చందర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి నీళ్లను ఎత్తిపోసి పంటపొలాలకు సాగునీరు అందించాలని, లేదంటే నీళ్ల కోసం మరో ఉద్యమం చేస్తామని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో పంట పొలాలకు సాగునీరు అందక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని, రేవంత్ సర్కార్ రైతులను అరిగోస పెడుతూ వారి కళ్లలో కన్నీరు నింపుతున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఎంత గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు ఫిలర్లు కుంగాయని సాకు చూపి ఇప్పటికీ వరకు ఎలాంటి మరమత్తులు చేయడం లేదన్నారు. కేవలం కేసీఆర్‌ను బాదునాం చేయాడానికే బిఆర్ఎస్ పార్టీపై బురదచల్లడానికి రైతులకు సాగునీరు అందించక ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి పంపింగ్ మెదలుపెట్టి సుందిళ్ల, అన్నారం బ్యారేజీలో నీటిని నిల్వ చేయాలని, లేదంటే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, ఈ నెల 9న కార్మిక సంఘాల జెఎసి తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్ నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, దొమ్మేటి వాసు, ఇరుగురాళ్ల శ్రావన్, జిట్టవేన ప్రశాంత్, బుర్ర వెంకటేష్, కోడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, చింటూ, యాసర్ల తిమోతి, రామరాజు, కిరన్ జీ, నిమ్మరాజుల రాజు, బచ్చాల రాములు, కర్రీ ఓదెలు, రాయమల్లు పాల్గొన్నారు.

## మొబైల్ ను అప్పగించిన ఎస్ ఐ దీకొండ రమేశ్

ఓదెల ప్రభాత వార్త.



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న పిట్టల మహేష్ ఎస్సైకి తెలుపగా మహేష్ యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ నెంబర్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సిఈఐఆర్ . జివోవి.ఐఎన్ వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సిఈఐఆర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసి ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ మొబైల్ ఫోన్ ను రికవరీ చేసి సెల్ ఫోన్ ను సోమవారం ఎస్సై పోలీసు స్టేషన్ వద్ద బాధితునికి 18 వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ అందజేశారు అనంతరం ఎస్ ఐ దీకొండ రమేశ్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నట్లయితే వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టినెంబర్ ను వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ఫోను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సిఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రమేష్ తెలిపారు

## 8గంటల పని దినాన్ని 10గంటలకు పెంచడం దుర్మార్గం

### జీవో నెంబర్ 282ను రద్దు చేయాలి

### పెద్దపల్లి కలెక్టర్‌కు జిల్లా కార్మిక సంఘాల జెఎసి నాయకులు వినతి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

జీవో నెంబర్ 282తో రాష్ట్ర ప్రభుత్వం 8గంటల పని దినాన్ని 10గంటలకు పెంచడం దుర్మార్గమని పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల జెఎసి నాయకులు మండిపడ్డారు. జీవో నెంబర్ 282ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో కలెక్టర్ కోయ శ్రీ హర్షకు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ జీవో పెట్టుబడిదారులు, కార్పొరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడిరదని, ఈ జీవో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అన్నారు. ఈ జీవోలో కార్మికుల రోజువారి పని గంటలను 8 నుంచి 10గంటలకు పెంచిందని, వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నదని, అదే సందర్భంలో ఓవర్ టైెం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపిందని, ఈ జీవో వల్ల సులభతర వ్యాపారంకు దోహదపడుతున్నది ప్రభుత్వం చెబుతున్నదని, కానీ ఇది పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ జీవో వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమల్ల చందర్, నరేష్, సీపల్లి రవీందర్, ఐ.రాజేశం, ప్రసాద్, చింతల శేఖర్ తదితరులున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



మంథని రూరల్ ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతం వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని అదేవిధంగా జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. సోమవారం టియుడబ్ల్యూజే ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన మంథని ప్రెస్ క్లబ్ సభ్యులను విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రెస్ క్లబ్ సభ్యులుగా కొనసాగుతూ జిల్లా స్థాయి యూనియన్ లో పదవులు పొందడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలతో మరిన్ని పదవులు చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టు వృత్తి కత్తి మీద స్వాము లాంటిదని అలాంటి వృత్తిలోని సంఘంలో జిల్లాస్థాయి పదవులు చేపట్టడం అభినందనీయం అన్నారు. టీయూడబ్ల్యూజే ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షుడు కోమురోజు చంద్రమోహన్, కోశాధికారి తగరం రాజు, కార్యవర్గ సభ్యులు లక్కాకుల నాగరాజులను శాలువా, బోకేలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు బోగోజు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా రావు, వేల్పుల గట్టయ్య, జ్యోతి రెడ్డి, నారమళ్ళ కృష్ణ, తాటి బుచ్చన్న, మెడగోని రాజమోళి గౌడ్, మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, సహాయ కార్యదర్శి గంధం అంజిబాబు, సభ్యులు కోమురోజు మారుతి, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఘనంగా కర్ర సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు.



ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలం ముద్దుబిడ్డ బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఓదెల మండలం కొలనూరు గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కర్ర సంజీవరెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో కొలనూరు మాజీ సర్పంచ్ కైరునిస తాజ్ బిజెపి సీనియర్ నాయకులు పుల్ల సదయ్య గౌడ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్ నాయకులు కొత్త వెంకటరెడ్డి పరస కృష్ణమూర్తి చిన్నల సుమన్ రెడ్డి శంకర్ ఎల్లారెడ్డి గోపు మల్లారెడ్డి రాజు శీను నవీన్ దిలీప్ హరీష్ బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంద అన్నారు. రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి విద్యార్థులకు రావాల్సినటువంటి 8000 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలో విద్యార్థులు, యాజమాన్యాలు తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారని, మరోపక్క ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుకునేటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకుండా విద్యార్థుల దగ్గర నుండి బలవంతంగా ఫీజులను వసూలు చేస్తున్నటువంటి పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సినటువంటి పెండింగ్లో ఉన్న కోట్ల రూపాయల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరవింద్, నరేష్, అఖిల్, అభిలాష్, ఓంకార్, వినయ్, అభివర్ధన్, కావ్య, హాలియా, తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరిం చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజకీయతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మహాజననేత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అన్నారు. మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మస్థైర్యం ఆత్మ గౌరవానికి నాంది పలికిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీమా సంతోష్, మండల కాంగ్రెస్ నాయకులు కిష్టం పేట రమేష్ రెడ్డి, గంగారెడ్డి, చెవులమద్ది హన్మండ్లు, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, కలకోట సత్యం, చెవులమద్ది సంతోష్, చిర్ర దిలీప్, చెవులమద్ది శ్రీనివాస్, చెవులమద్ది విక్రమ్, చెవులమద్ది గంగాధర్, గంగమల్లు, రమేష్, అనిల్, అశోక్, నవీన్, విజయ్ పోచయ్య, రాజయ్య, మధు, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ చెన్నూరు శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్ ల సమక్షంలో ఉమ్మడి వెల్గటూర్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు చెన్న కుమార స్వామి అధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల హక్కులు రిజర్వేషన్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈదు మూడిలో మందకృష్ణ మాదిగ ఆలోచన స్ఫూర్తితో పురుడు పోసుకున్న ఎమ్మార్పీఎస్ నేడు ఆ లక్ష్యాన్ని సాధించి బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచిందని సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం కావడం శుభపరిణామమని అన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అశోక్ కార్యదర్శి సంతోష్ గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘువర్ధన్ వాడ్కాపురం రవి సుంకే తిరుపతి, అరెల్లి అనిల్ ఓరుగంటి నగేష్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంతెన లక్ష్మణ్, నియోజకవర్గం అధ్యక్షులు దూడ భూమయ్య, ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు దొనకొండ శంకర్, దావుల నారాయణ, లచ్చయ్య ఎంఆర్పిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేసిన ప్రభుత్వ విప్

ప్రభాతవార్త కొనరావుపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన మ్యాకల రాహుల్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించిన నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేశారు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ కు మార్కెట్ డైరెక్టర్ అప్పల నాగభూషణం గ్రామస్తులు బాధితుని కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు

## విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తాం

### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పక్షాన నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం మగ్గిడిలో గల సాంఘిక సంక్షేమ పాఠశాలలో గత విద్యా సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులను, అధ్యాపకులను ఆయన అభినందించారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ సోమవారం పాఠశాలకు వెళ్లి పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో నాణ్యత మైన విద్యను అందిస్తూ మంచి ఫలితాలను సాధిస్తుండడంతో, పాఠశాలను మరింత ప్రోత్సహించడం కోసం ప్రభుత్వ పక్షాన రూ. 5 లక్షల విలువ చేసే చెక్కును ప్రిన్సిపాల్ కు అందజేశారు.

## వెనుగుమట్లలో టిబి ముక్త్ కార్యక్రమం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం లో భాగంగా భారతదేశంలో క్షయవ్యాధి (టిబి) ని నిర్మూలించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం లో భాగంగా మండలంలోని వెనుగుమట్లలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టారు. 100 రోజుల్లో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల లో నిర్వహించిన కార్యక్రమాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ భారతదేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. వందమందికి క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన అల్లకొండ శ్రీవాణి ఇటీవల మరణించగా మృతురాలి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించారు. అలాగే ఆమె పిల్లలకు రూ.10 వేలు సాయం అందించి ఓదార్చారు. అలాగే మూడు రోజుల క్రితం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న కు తలకు గాయం అవడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ధర్మపురి చెందిన మాజీ వార్డు సభ్యుడు బండి మురళి అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలో పలు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు మండల కేంద్రానికి చెందిన సాయినీ నారాయణరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు, అలాగే ముంజంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చొప్పదండి పద్మ కు ఇటీవలే శస్త్రచికిత్స జరగ్గా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు ,మాజీ మంత్రి వెంట మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్వోసి అందజేసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధ పడుతూ నిమ్స్ ఆసుపత్రిలో లో చికిత్స పొందుతున్న ఇద్దరికి ఎల్.ఒ.సి. మంజూరు పత్రాలను సంక్షేమ శాఖల



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. మండల కేంద్రానికి చెందిన తోట గంగవ్వ కు 75 వేలు, ఇస్రాజ్ పల్లెకు చెందిన అంబటి రాజన్నకు రెండు లక్షల 50 వేలు ధర్మపురి క్యాంపు కార్యాలయంలో వారికి ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, ఇశ్రాజపల్లి మాజి సర్పంచ్ చిర్ర గంగాధర్, మాజి ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## రైతులకు కంది విత్తనాలు పంపిణీ

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి కే మహేష్ రైతులకు కంది విత్తనాల పంపిణి చేయడం జరిగింది, పంపిణీలో భాగంగా వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధ్యావ మహిపాల్ రెడ్డి చేతులమీదగా రైతులకు కంది విత్తనాలు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కంది విత్తనాలు కావాల్సిన రైతులు వారి పట్టాదారు పాసుబుక్ , ఆధార్ కార్డు వెంట తీస్కొని గుల్లకోట రైతు వేదికకు విచ్చేసి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం.. జైలుకైనా వెళ్లడానికి నేను సిద్ధం..

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

రాష్ట్రంలో 10సంవత్సరాల కెసిఆర్, బిఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో పట్టణాలు, గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందిన సజీవ సాక్ష్యాలను గుర్తించిన ప్రజలు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో కేసిఆర్ పాలన మళ్లీ తిరిగి రావాలని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నాటి నుండి ఎక్కడ ప్రజల్లో చిరస్థాయిగా మమేకమైపోతనన్న భయంతో అధికార కాంగ్రెస్ పార్టీ అడుగడు గున ఆటంకాలు కల్పిస్తూ.. నాపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలుకు పంపడానికి కాంగ్రెస్ నాయకులు కుట్రలు పొందుతున్నారని ప్రజల కోసం జైలుకైన తాను వెళ్లడానికి సిద్ధమేనని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కమలాపూర్ మండలానికి చెందిన వంద మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా పేదింటి ఆడపడుచులకు ఆర్థిక భద్రత కల్పించడానికి ఆలోచనలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని కౌశిక్‌రెడ్డి తెల్పిచెప్పారు. ఆనాడు కేసిఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఒకనాడు 50వేల రూపాయలతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఆ తదుపరి 1,00,116 రూపాయలకు పెంచిన కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలకు మేనమామగా నిలిచారని కౌశిక్‌రెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో పలు విధాల ప్రభుత్వ పరంగా వచ్చిన లబ్ధిదారులకు చెక్కులు అందించవల్సిన బాధ్యత ఒక శాసనసభ్యునిపై ఉంటుందని, అలాంటిది అడుగడుగున అడ్డుకుంటుండడంతో హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని, అక్కడ హైకోర్టు ప్రభుత్వ తీరుపై మొట్టికాయలు వేయడంతో ఆ తర్వాత ప్రభుత్వం చెక్కులు ఇవ్వడం ప్రారంభించిందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్పష్టం చేసారు. ప్రజలకు మేలు జరిపే పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతుందని, నన్ను పలుమార్లు జైలుకు పంపడానికి కుట్రలు చేసారని, వారి కుట్రలకు బలికాకుండా ఈ దేశంలో న్యాయవ్యవస్థ ధర్మబద్ధంగా నడుస్తుందన్నారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ కిట్ నిలిపివేయడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు తగ్గాయని, ఆ పథకం పేరు మార్చిన పర్వాలేదు కానీ, ఆ పథకం కొనసాగించాలని రాజకీయం చేయవద్దని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, మాజీ జెడ్పిటిసి పుల్ల నవీన్, ఇంద్రసేనారెడ్డి, కెడిసిసి డైరెక్టర్ కృష్ణప్రసాద్, రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలతో పాటు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



### ఇంటింటికి ఎమ్మెల్యే కౌశిక్ చెక్కుల పంపిణీ..

హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్ మండలంలో సోమవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ కింద 31మంది లబ్ధిదారులకు వచ్చిన 7లక్షల 88వేల 500రూపాయల విలువ గల చెక్కులను మండలంలోని పలు గ్రామాలలోని లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి చెక్కులు పంపిణీ చేసారు. చెక్కుల పంపిణీ చేసిన గ్రామాలు పెద్దపాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, కనుకులగిద్దె, జూపాక, చెల్పూర్, శాలపల్లి ఇందిరానగర్, రాజపల్లి, రంగాపూర్, రాంపూర్, సిర్సపల్లి, వెంకట్రావ్‌పల్లి, సింగాపూర్ గ్రామాలలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదకు నియోజకవర్గంలో అండగా నిలుస్తానని, అర్ధరాత్రి అయిన నేను అండగా ఉంటానని కౌశిక్ ప్రజలకు భరోసా ఇచ్చారు. సిఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం లాంటిదని, దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. అనారోగ్యంతో బాధపడేవారు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కొండల్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఐలయ్య, మాజీ ఎంపిటిసి పంజాల సదానందం, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?

-రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలి
-కాంగ్రెస్ పాలనలో చట్టం కేసీఆర్ చుట్టంగా మారిందా?
-తెలంగాణ కేసీఆర్, కేటీఆర్ జాగీర్ కాదు నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**మేడిపల్లి/ భీమారం, ప్రభాతవార్త :**



అక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వేంకట్రావుపల్లె స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున అక్రమ నిర్మాణాలైనా వాటిని కూల్చలేమని చెబుతున్న హైడ్రా అధికారులు... ఏ జీవనాధారం, గూడు లేక మూసీ పరివాహక ప్రాంతాల్లో కట్టుకున్న గుడిసెల్లో, చిన్న చిన్న ఇండ్లను ఎందుకు కూల్చివేశారని నిలదీశారు. "అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉంటుందా? పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా? వాళ్లు మనుషులు కాదా? ఎంఐఎం నాయకులు పోలీసులను కొడితే చర్యలు తీసుకోరని, కరెంట్ బిల్లులు కట్టకుంటే వత్తాసు పలుకుతారా? ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారా? ఆఖరికి తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చి పోషిస్తుంటే పట్టించుకోరా? ఇదేం పద్ధతి.."అంటూ మండిపడ్డారు. మీడియాపై దాడులు చేస్తుంటే ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. "రేవంత్ రెడ్డిగారు.. మీకు పౌరుషం లేదా? మిమ్ముల్ని ఆకారణంగా జైల్లో వేసి బెయిల్ రాకుండా చేశారు కదా? అవన్నీ మర్చిపోయి వాళ్లతో కుమ్మక్కైపోయారా? కాళేశ్వరం, ఈఫార్ములాసహా అనేక స్కాంలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేసి బొక్కలో వేయడం లేదని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడే విషయంలో బీజేపీ ముందుంటుందని చెప్పారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. ఏమన్నారంటే.... వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట నుండి కాచారం వయా కల్వకోట, రంగాపూర్ గ్రామాల వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 47 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందని, ఈ రహదారిలోనే 1 కోట్ల 80 లక్షల రూపాయలు వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అందులో భాగంగా మేడిపల్లి మండలంలో 1 కోటి 58 లక్షల రూపాయల జాతీయ ఉపాధి నిధులతో 9 అంతర్గత రోడ్లను నిర్మించామన్నారు భీమారం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద ఒక్క ఏడాదే(202425) 55 లక్షల రూపాయల సీసీ రోడ్లను నిర్మించామని, ఒక్క భీమారం మండలంలోనే మొత్తం 2 కోట్ల 29 లక్షల రూపాయలతో 8 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఎంపీ లాడ్స్ కింద 36 లక్షల రూపాయల వ్యయంతో మేడిపల్లి, భీమారం మండలాల్లోని 11 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద దాదాపు అన్ని గ్రామాల్లో రోడ్లు వేసినం. నేను ఎంపీగా గెలిచినప్పటి నుండి 291 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధులతో రోడ్లు నిర్మించామని, కరీంనగర్ జగిత్యాల రూ. 2156 కోట్లతో పనులు ప్రారంభం కానున్నాయని, త్వరలో టెండర్ ప్రాసెస్ పూర్తి చేయబోతున్నా మన్నారు.దిశిని నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించామని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏటా సగటున 30 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తూ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేశామన్నారు. వాడు వీడు అని మాట్లాడితే రోడ్ల మీద నీ కాన్వాయ్ కూడా తిరగదు. రాధాకృష్ణ అన్నట్లుగా 'తెలంగాణకు ముందు మీ బతుకేంది? ఆనాడు రబ్బర్ చెప్పులు, ముడతల చెప్పులు వేసుకున్న బతుకు నీది. ఇయాళ వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి? తెలంగాణ ఉద్యమంలో మీరెన్నడైనా లాఠీదెబ్బలు తిన్నారా? జైలుకు వెళ్లారా? ఇయాళ వేల కోట్లు సంపాదించి దుబాయి, మస్కట్ లో వ్యాపారాలు చేస్తోంది నిజం కాదా? తెలంగాణకు ముందు ఫైనాన్స్ పైసలు కట్టలేకపోతే కేసీఆర్ కారును కూడా గుంజుకు పోయింది నిజం కాదా? నా కొడుకు కొత్త షర్ట్ వేసుకుంటే కేసీఆర్ కొడుకు ఇస్తమొచ్చినట్లు ట్రోలింగ్ చేశారు. నా కొడుకుతో కొట్లాడే స్థాయి కేటీఆర్ ది. నేను మొన్ననే చిన్న పాత ఇల్లు కట్టుకున్నా. నాకు వేల కోట్ల ఆస్తులున్నయని ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ను సవాల్ చేస్తున్నా... ఎవరికి ఎన్ని ఆస్తులున్నాయో, ఎవరికి వేల కోట్ల బినామీ ఆస్తులున్నాయో తేల్చుకుందాం. దేవుడి వద్దకు వెళ్లి ప్రమాణం చేద్దాం.. దమ్ముంటే రావాలి. టెన్త్ హిందీ పేపర్ లీక్ పేరుతో నన్ను, డ్రోన్ ఎగరేశారనే సాకుతో రేవంత్ రెడ్డి జైల్లో వేసి బెయిల్ రాకుండా చేసిందని, మరి రేవంత్ కు ఆ పౌరుషం ఎటు పోయింది? వాళ్లను ఎందుకు జైల్లో వేస్తలేవు? వాళ్లతో ఎందుకు కుమ్మక్కైనట్లు? ఉందన్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు దోచుకుంది నిజం కాదా? ఫోన్ ట్యాపింగ్ పేరుతో అందరి జీవితాలను నాశనం చేసింది వాస్తవం కాదా? ఈ ఫార్ములా కేసులో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? డ్రగ్స్ కేసులో, ఫాంహౌజ్ కేసులో, గొర్రెల స్కాం, విద్యుత్ కొనుగోళ్ల స్కాంలో కేసీఆర్ కుటుంబ పాత్ర ఉన్నది నిజమా? కాదా? అయినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా చట్టం కేసీఆర్ చుట్టంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజక కన్వీనర్ చెన్నమనేని వికాస్ రావు, మండలధ్యక్షులు చిట్యాల సురేష్ పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథరెడ్డి, మ్యాకేల రాజు, లింగారెడ్డి, గోస్కి మధు, నీలం గంగాధర్, దాసరి రఘు, మధు, వడ్లగట్ట గణేష్, భీమారం మండల అధ్యక్షులు శివకుమార్, ముంజశ్రీనివాస్ గౌడ్,జగన్ రెడ్డి, పల్లి జమున తదితరులు పాల్గొన్నారు

## 15 లోపు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

ఈ నెల 15 లోపు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ, మానిటరింగ్ కమిటీ ఎస్సి ఎస్టి పిసిఆర్/పిఒఎ యాక్ట్ 1989 పెద్దపెల్లి జిల్లా నందు క్యాటగిరి ఎఫ్ నందు 5 అనధికార సభ్యుల ఎస్సీ ఎస్టీ చెందిన వారు సభ్యత్వం కొరకు, క్యాటగిరి జి నందు ముగ్గురు నాన్ అఫీషియల్ సభ్యులు స్వచ్ఛంద సేవ సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీలు కాకుండా ఉన్న జిల్లా పెద్దపెల్లి జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. ఆసక్తిగల ఎస్సీ ఎస్టీ చెందిన అభ్యర్థులు సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్ లు, ఫోటోలు స్వచ్ఛంద సేవ సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో జులై 15 సాయంత్రం 5 గంటలకు జిల్లా షెడ్యూల్ కులంలో అభివృద్ధి అధికారి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి పారితోషకాలు ఉండవని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.







# ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు సంఖ్య పెంచాలి

వైద్య సిబ్బంది గర్భవతులను ప్రోత్సహించాలి
జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానలో డెలివరీలను ప్రోత్సహించడానికి జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు సంఖ్య 90 శాతం పెంచాలని అధికారులకు ఆదేశించారుస్థానిక ఐడిఓసి సమావేశ మందిరంలో!! జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్!! అధ్యక్షతన 50 శాతం కన్నా తక్కువగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు చేయించిన ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు మరియు సూపర్ వైజర్ లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. గడిచిన ఏప్రిల్ , మే మరియు జూన్ మాసాలలో ప్రభుత్వ ఆసుపత్రుల లో డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని పని తీరు మెరుగు పరుచుకోవాలని హెచ్చరించారు. వచ్చే మూడు నెలలలో డెలివరీల సంఖ్య 90!! శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో నే చేయించాలని ఆదేశించారు. ఈ .డి. డి. సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి టీం సహకారం తో ప్రభుత్వ దవాఖానలో డెలివరీలు అయ్యేటట్లుగా మోటివేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జైపాల్ రెడ్డి , డిపిఓ రవీందర్, ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్ , తరాల శంకర్, రాజేశం, శ్రీధర్,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర కార్మిక శాఖ పనిగంటలు పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్మికుల, ఉద్యోగుల పని గంటలు పెంచుతూ జీఓ నెంబర్ 282ను ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం వాటిని అమలు చేయడానికి ముందే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం చూస్తుంటే మోడీ విధానాలను తనకన్నా ముందే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఒక పక్క మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 9న కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు దిగుతుంటే ఆ సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఉన్నప్పటికీ ఈ కరమైన జీవోను విడుదల చేయడం ఏంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న 8 గంటల పనిదినాన్ని మార్చి 10 గంటలకు పెంచడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులను, ఉద్యోగులను మోసం చేస్తోందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలని లేదంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నెర్వట్ల నర్సయ్య, నాయకులు కట్ల శివ కుమార్, బొజ్జ సతీష్, శ్రీనివాస్, రాజయ్య, సమీర్, గణేష్, పర్శ రాములు, దీప, అంజలి, మంజుల, రమా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో సొంత ఖర్చుతో మట్టి,డస్ట్ పోసి శ్రమదానం

*రామన్నపేట, జూలై 7 ప్రభాతవార్త*

రామన్నపేటకొమ్మాయిగూడెం దారిలో విజయ హాస్పిటల్ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు అండర్ డ్రైనేజీ నిర్మాణం చేసి అలాగే వదిలేయడంతో గుంతల మాయంగా మారిన రోడ్డును మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సొంత నిధులతో మట్టి,డస్ట్ పోసి గుంతలు పూడ్చి స్వయంగా సిపిఎం కార్యకర్తలు శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమంది నిత్యం ఈ దారిలో ప్రయాణం చేసే ప్రధానమైన రహదారి కావడంతో హాస్పటల్ నుండి వచ్చే మురికి నీరు విడుదలతో రోడ్డంతా బురదమయంగా మారి పాదచార్లకు,వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్నా అనేకసార్లు విన్నవించిన ఆర్!! బి అధికారులు పెడచెవిన పెట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ నిర్మాణం కోసం శిలాఫలకం వేసిన రెండు నెలలు కావస్తున్న ఇప్పటికీ నిర్మాణం జరగలేదని వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేసి నూతన రోడ్డు వేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని, లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్!! బి కార్యాలయం ఎదుట ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు , బావండ్లపల్లి బాలరాజు,డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానకొండ రామచంద్రం,నాయకులు అప్పం సంతోష్,ఆముద ఆంజనేయులు, రసాల రమేష్, వేముల మల్లేశం, పల్లె సత్యం ,బాబుచారి,బొల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వెటర్నరీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

*భువనగిరి, జూలై 7 ప్రభాతవార్త*

: సమయ పాలన పాటించకుండా విధులకు సకాలంలో హాజరుకాని ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి,భువనగిరి మండలం రాయగిరి,భూదాన్ పోచంపల్లి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్లపై శాఖా పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా జిల్లా కలెక్టర్ హనుమంతరావును కోరారు.సోమవారం భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెటర్నరీ డాక్టర్లు సమయపాలన పాటించి గొర్లకాపరులకు అందుబాటులో ఉండాలని,మండల వద్దకు వెళ్లి గొర్రెలు,మేకలకు యేడాదికి మూడుసార్లు ఉచితంగా నట్టల మందులు తాపాలని,చిటుక రోగం,మూతివాపు,పారుడురోగం,దొబ్బరోగం,డెక్కవాపు,కీళ్ళవాతంతో పాటు సీజనల్గా వచ్చే అన్ని రకాల రోగాలకు ఉచితంగా మందులు ఇచ్చి ఏలాంటి ఫీజులు తీసుకోకుండా ఉచితంగా వైద్య సేవలు అందించాలని కోరారు.లేనియెడల జిల్లా వ్యాప్తంగా వృత్తిదారులు,గొల్ల కురుమలను సమీకరించి పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు,భువనగిరి మండల అధ్యక్ష,కార్యదర్శులు దేవునూరి బాలయ్య,పాక జహంగీర్,జిల్లా కమిటీ సభ్యులు రాయగిరి సొసైటీ అధ్యక్షులు మన్నెబోయిన రాజలింగం,ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి,మేకల శ్రీశైలం,స్వామి,నర్సింహ్మ,వెంకటేష్ పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సంపూర్ణ మద్దతు

పార్టీ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త. ఈ నెల 9న జరుగనున్న సార్వత్రిక సమ్మెకు సిపిఐ మాస్ లైన్ ప్రజాపంథా పక్షాన ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి సంపూర్ణ మద్దతు పలికారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్యుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గంపై మోడీ ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మార్చిందని తెలిపారు. ఆదానీ, అంబానీ లాంటి శక్తుల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. వారికి అనుగుణంగా లేబర్ చట్టాలను తయారు చేసిందని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానాన్ని కాలరాస్తూ 10 గంటలు 12 గంటలు పని విధానాన్ని ప్రవేశపెడుతున్నదని అన్నారు. బ్రిటిష్ కాలం కంటే దారుణంగా కార్మిక వర్గంపై నిర్బంధాన్ని, పని భారాన్ని ప్రయోగిస్తున్నదని అన్నారు. ఈ స్థితిలో కార్మిక, కర్షక వర్గం అంతా ఐక్యంగా జులై 9న జరిగే దేశ వ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు తోకల రమేష్, ఈసంపల్లి రాజేందర్, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, కలవల రాయమల్లు, పెండ్యాల ఒదెలు తదితరులున్నారు.

## ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, జూలై 7 ప్రభాతవార్త*

:మండల కేంద్రంలో సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగరావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీబీనగర్ మండల ఇంచార్జ్ ఇటుకలదేవేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంధి గారి బసవయ్య, సోమరావు చంద్రయ్య, గోస్కొండ సంజీవరావు, సోమవారం శంకర్, మన్నె రాజేందర్, పొట్ట అంజయ్య, మద్దూరి జంగయ్య, టం టం జహంగీర్,దేవరకొండ శ్రీనివాస్ మంచాల నరహరి, పొట్ట వెంకటేశ్వర్లు, మొగిలిపాక సత్తయ్య, పొట్ట నవీన్ కుమార్, పెరుమండ్ల అమరేందర్ మాదిగ, పొట్ట వెంకటేష్ ,పొట్ట మహేష్ మాదిగ, గోసుకొండ మహేష్ మాదిగ, పొట్ట నరసింహ మాదిగ, ఒగ్గు నాగరాజ్ ,పొట్ట రాజు, పొట్ట భరత్ కుమార్, పొట్ట దివాకర్, పొట్ట నాని, దేవరకొండ రమేష్ మునిగల కృష్ణ, పొట్ట సుధాకర్, పొట్ట విజయ్ కుమార్, కరుణాకర్ ,మంద మహేష్, మంద బాలస్వామి, బుర్రి సుదర్శన్, పొట్ట మనోహర్, పొట్ట నరేష్, , తిక్క నరేష్, పొట్ట భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 50 వేల మందితో సిఎం సభ.

*తిరుమలగిరి జూలై 07 ప్రభాతవార్త*

ఈనెల 14 న జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను 50 వేల మంది తో నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం సి ఎం సభ స్థలాన్ని అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తుంగతుర్తి ప్రాంతం మీద సీఎం రేవంత్ రెడ్డికి ప్రేమ ఉందన్నారు. నియోజకవర్గంలో ఇంకా అమలు కానీ పనులను వెంటనే మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని ఈ ప్రాంతంలోని తొండ గ్రామంలో 200 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేయించుకుని శంకుస్థాపన చేశామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రతి ఒక్కటి ప్రజా పాలన ప్రభుత్వం అమలు జరుగుతుందని చెప్పారు. సీఎం సభను విజయవంతం చేయడానికి జిల్లామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత తీసుకున్నారని చెప్పారు. తుంగతుర్తి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అందరు సహకరించాలని కోరారు. . ఆయన వెంట ఆర్డిఓ వేణు మాధవరావు, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, వీరేష్, మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి అంబేద్కర్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*భువనగిరి రూరల్ జూలై 7 ప్రభాతవార్త*

:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు,ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత సోమవారం భువనగిరి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఫోక్సో చట్టాలు, న్యాయ సేవ అధికార సంస్థ చట్టంలోని న్యాయ సహాయమునకు కావాల్సిన అర్హతలు, మాదకద్రవ్య నిషేధ చట్టము దాని వలన కలిగే దుష్ఫలితాలు, సైబర్ నేరాలు శిక్షలు, పర్యావరణ పరిరక్షణ చట్టం అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి, కాలుష్యాన్ని నివారించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామానంద్, న్యాయ సహాయ న్యాయవాది ఎన్. రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.